

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 24, నవంబర్ 2023 16 పేజీలు


## ఎన్నికల విధులు, అంశాలపై సమీక్షా సమావేశం




16లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లాలోని మూడు నియోజక వర్గాలకు సంబంధించి ఎన్నికల వ్యయ పరిశీలన వివరాలు, నోడల్ ఆఫీసర్లు తీసుకుంటున్న విధులు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. గురువారం రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకుడు బీఆర్.బాలకృష్ణ, ఐఆర్ఎస్, జిల్లా ఎన్నికల




2 లో..

# ప్రచారంలో పార్టీల.. అగ్రనేతలు

### ఓరుగల్లులో పోరు హోరాహోరి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

పార్టీల ప్రచారం నాలుగే రోజులు గడువు ఉంటంతో ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల అగ్రనేతలతో అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ప్రధాన పార్టీల అగ్రనేతలంతా ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో పార్టీల గెలుపు కోసం సుడిగాలి పర్యటనలతో ప్రచారంలో దూకుడు పెంచాయి. దీంతో ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో ఒక్కసారిగా రాజకీయం హీటెక్కింది. ఓరుగల్లులో నువ్వా నేనా అనే విధంగా వ్యూహ ప్రతివ్యూహాలతో పార్టీల నేతలు ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు.

ముఖ్యంగా కుల సంఘాలను, యువకులను, రైతులను ఆకర్షించడానికి పోటాపోటీగా పార్టీలు వెల్లడించిన మేనిఫేస్టోలను ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో దూసుకెళుతున్నారు. తెలంగాణలో గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి ప్రజలకు దగ్గర అయ్యేందుకు ఉచితాలను ప్రకటిస్తూ మేనిఫెస్టోల ద్వారా గడప గడపకు తిరుగుతూ ఓటర్లను ఆకర్షించే విధంగా కార్యచరణను రూపొందించుకొని ఎన్నికల ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా ఓరుగల్లు జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉండగా ప్రతి నియోజకవర్గాన్ని అగ్రనేతలు ప్రచారంలో పాల్గొనే విధంగా పార్టీ అగ్రనేతలను ఒప్పించడంతో ప్రచారంలో పాల్గొనడానికి అగ్రనేతలు క్యూకడుతున్నారు. గత వారం రోజుల నుండి కాంగ్రెస్ పార్టీ పక్షాన రాహుల్, ప్రియాంక, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత కర్గే, పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో పాటు ఇటీవలే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ప్రచార కమిటీ కన్వీనర్ విజయశాంతి సైతం కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకోసం కాంగ్రెస్ విజయభేరి సభలలో పాల్గొంటూ కొన్ని

# 'బిఆర్ఎస్ హ్యాట్రిక్.... ఖాయం



16 వివరాలు లో..

- బిఆర్ఎస్ ఘన విజయాన్ని ఎవరు అడ్డుకోలేరు
- గులాబి దళం ఒక ఉప్పెన
- అడుగడుగున ప్రజా స్వాగతాలు
- ఎక్కడ చూసినా గులాబి మయం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ముచ్చటగా మూడో సారి హ్యాట్రిక్ సాధించి ఘన విజయం పొందడం ఖాయమని పాలకుర్తి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం దేవరుప్పల మండలంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎన్నికల ప్రచారంలో దూసుకు పోతున్నారు. తాజాగా మండలంలోని పలు గ్రామాల్లో ఆశేష ప్రజానీకం మధ్యం అంగరంగ వైభవంగా కొనసాగుతుంది. ప్రజలతో గ్రామాల్లో అశేష ప్రజానీకం మధ్య అంగరంగ వైభవంగా కొనసాగుతుంది. ప్రజలతో మమేకమై,

## జోరుగా సాగిన.... పెద్ది ప్రచారం

2 లో..



నర్సంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త

ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రచారం గురువారం జోరుగా కొనసాగింది. పట్టణంలోని పలు వార్డులలో తిరుగుతూ ప్రచారం నిర్వహించగా ప్రజలు పెద్దికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ ఒక్కసారి వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకొని నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానన్నారు. రూపాయలు మూడు కోట్లతో పాఖాలను



8 పేజీలో...

## ఎన్నికల్లో పట్టుకున్న ప్రతి దానికి... ఆధారాలు చూపాలి

ఎన్నికల ప్రత్యేక పోలీస్ అబ్జర్వర్ దీపక్‌మిశ్రా

మహబూబాబాద్, ప్రభాతవార్త

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల్లో అక్రమంగా తరలిస్తున్న వాటిని పట్టుకున్న ప్రతి ఒక్కదానికి తగిన ఆధారాలు చూపాలని ప్రత్యేక పోలీస్ అబ్జర్వర్ రిటైర్డ్ అధికారి దీపక్‌మిశ్రా ఆదేశించారు. గురువారం జిల్లాలో పర్యటించి ఎన్నికల నిర్వహణతీరుపై అబ్జర్వర్లతో, ఎన్నికల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్బంగా ఎన్నికల పోలింగ్ నిర్వహణ తీరును పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జనరల్ అబ్జర్వర్ ఇరా సింఘాల్, వ్యయ ఖర్చుల పరిశీలకులు

## నేడు ములుగుకు సిఎం.... కేసీఆర్ రాక...

16లో...



- లక్ష మందిని తరలించేందుకు సన్నాహాలు
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు
- సభా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ గౌస్ ఆలం

# ప్రచారంలో పార్టీల అగ్రనేతలు

**మొదటి పేజీ తరువాయి :**

నియోజకవర్గాల్లో భారీ జనసమీకరణతో రోడ్డుషోలు నిర్వహిస్తూ కార్నర్‌మీటింగ్‌లో పాల్గొంటున్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి కేసిఆర్ సీఎం కెటిఆర్, హరీష్‌రావు, స్థానిక మంత్రులు ఇప్పటికే జిల్లాల్లో ప్రచార సభల్లో పాల్గొంటూ పార్టీ కార్యకర్తల్లో జోష్ నింపుతున్నారు. కమలం పార్టీలో సైతం బిజెపితో పొత్తు పెట్టుకున్న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, హమీద్‌షా, ఈటెల రాజేందర్, బండి సంజ య్‌లు కమలం అభ్యర్థుల గెలుపు కోసం ప్రచార సభల్లో పాల్గొంటున్నారు. బిఆర్ఎస్ గత తొమ్మిది సంవత్సరాలా చేపట్టిన అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమం కోసం చేసిన చేపట్టబోయే పథకాలను వివరిస్తూ ముచ్చటగా మూడోసారి అధికారాన్ని చేజిక్కించుకోవాలని ప్రచారంలో ముందుకు కెళుతున్నారు. కాగా తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు కాకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీ, రైతులు, మహిళల కోసం యువతను ఆకర్షించేవిధంగా యువతను ఆకర్షించే విధంగా పథకాలను కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చి ఏలాగైనా ఈ సారి రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ ప్రియాంకలు జిల్లాలో జరుగుతున్న ప్రచార సభల్లో పాల్గొంటూ కాంగ్రెస్ శ్రేణుల్లో నయాజోష్ నెలకొంది. కాగా ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలు నువ్వా నేనా అంటూ ప్రచారాన్ని పెంచుతూ ఓటర్లను వేడు కుంటు న్నారు. కాగా కమలం పార్టీ సైతం డబుల్ ఇంజన్ సర్కారుతోనే తెలంగాణ రాష్ట్రాభి వృద్ధి సాధ్యమవుతుందని ప్రధానమంత్రి మోడి హమీద్‌షా లాంటి అగ్రనేతలు తమ ఎన్నికల ఎన్నికల మేనిఫెస్టోలో బీసిని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించడంతాము అధికారంలోకి వస్తే తెలంగాణను మరింత అభివృద్ధి చేస్తామని బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం రోడ్డు షో, కార్నర్ మీటింగ్ సభలు నిర్వ హిస్తూ ప్రచారం చేస్తు న్నారు. కాగా జిల్లాలో ప్రధాన పోటీ మాత్రం బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యలో హోరాహోరిగా ఉంటుందని బిజెపి మూడో స్థానంలో ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# జోరుగా సాగిన పెద్ది ప్రచారం

**మొదటి పేజీ తరువాయి :**

పాఖాలను పర్యటక ప్రాంతంగా చేశానని రంగాయచెరువు ప్రాజెక్టును మాదన్నపేటకు గోదావరి జలాలు తెప్పించి మాదన్నపేటబండ్‌గా చేశానన్నారు. అదేవిధంగా నర్సంపేటకు ప్రభుత్వ మెడికల్ కళాశాల 450 పడకల జిల్లా ఆసుపత్రిలో పనిచేసేందుకు స్థానికులకు 2వేల పోస్టులు ఇచ్చే అవకాశాన్ని కల్పిస్తామన్నారు. రూపాయలు 30 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేశానని ఏరియా ఆసుపత్రి నందు రక్తనిధి కేంద్రాన్ని ఏర్పాటు



చేశానని అదేవిధంగా కిడ్నీ డయాలసిస్ సెంటర్‌ను తెచ్చానన్నారు. రూపాయలు 11 కోట్లతో 57 రకాల టెస్టులకు సంబందించిన తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్‌ను పూర్తి చేశానన్నారు. మున్సి పాలిటికి సంబంధించి రూ.కోటి30లక్షలతో బస్తీ దావఖానలను ఏర్పాటు చేశానన్నారు. కరోనా సమయంలో 76500 కుటుంబాలకు సీ విటమిన్‌ను ఇచ్చే విధంగా పలు రకాల పండ్లను పంపిణీ చేశానని దేశంలోనే కరోనా బాధితులను ఆదుకునేందుకు మొట్టమొదటి ఫ్రీ ఐసోలేషన్ సెంటర్‌ను పెట్టి



1179మందికి సేవలందించానన్నారు. అదేవిధంగా మైనార్టీ బాలికల, ఇంటర్మీడియట్ కళాశాలను మంజూరి చేశానని నాక్ ద్వారా మహిళా నిరుద్యోగులకు ఉచిత కుట్టుశిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి కుట్టుమిషన్లు పంపిణీ చేశారన్నారు. నర్సంపేటను మోడల్ సిటీగా మంజూరి చేసేందుకు కోట్ల రూపాయలు మంజూరి చేశానని న్యాచురల్ గ్యాస్ పైప్ ద్వారా ఇంటింటికి గ్యాస్ అందించానన్నారు. మున్సి పాలిటీ పరిధిలో 12 కిలో మీటర్ల మేర సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేశానని 9 కిలో మీటర్ల మేర అంతర్గత బీటీ రోడ్ల నిర్మాణం పూర్తయిందని, రూపాయలు 9 కోట్లతో డ్రైనేజి సైడు కాల్వ నిర్మాణం చేపట్టానని, అదేవిధంగా



నూతన పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం పూర్తయ్యాయన్నారు. రూపాయలు ఆరు కోట్లతో పాఖాల ఆడిటోరియం పనులు పూర్తి దశకు వచ్చాయని త్రాగునీటి కోసం 24లక్షల సామర్థ్యం గల వాటర్ ట్యాంకుల నిర్మాణం పూర్తయిందని అన్నారు. అదేవిధంగా రూపాయలు 15 కోట్లతో అన్ని కుల సంఘాలకు నూతన భవనాలను మంజూరి చేశానని, రూపాయలు ఏడు కోట్లతో కుమ్మరికుంట మాడల్ పార్క్ పట్టణంలో జంక్షన్ అభివృద్ధి జరుగు తుంద న్నారు. రూపాయలు కోటి30 లక్షలతో బస్తీదావఖానల ఏర్పాటు



చేశానని ఇలా నర్సంపేట పట్టణంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్య మంత్రి కేసిఆర్ సహకారంతో కృషి చేశానని మరోసారి అవకాశం ఇస్తే సంపూర్ణ అభివృద్ధి చేస్తానని అన్నారు. 30వ తేదిన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుంటి రజినికిషన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఫెలిసిటేషన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి పి.ప్రావీణ్య

### ఎల్‌బి కళాశాలలో క్షేత్రస్థాయి పరిశీలన

**పోచమ్మ మైదాన్, నవంబర్ 23, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని ఎల్‌బి కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెలిసిటేషన్ కేంద్రాన్ని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి





మాట్లాడుతూ వరంగల్ జిల్లా పరిధిలోని నియోజకవర్గాలైన వరంగల్ (తూర్పు), వర్ధన్నపేటలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో పాటు పిఒలు, ఏపిఒలు, ఓపిఒలకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడానికి వీలుగా ఆయా నియోజకవర్గాలకు చెందిన ఫెలిసిటేషన్ కేంద్రాలు ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని, సిబ్బంది విధిగా ఓటు హక్కును వినియోగించు కోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు రిటర్నింగ్ అధికారి అనిసుర్ రషీద్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఇక్బాల్ పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ వినియోగం సులభతరం చేయాలి

**-వంద శాతం ఎన్నికల సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలి : ఎస్టీయు**





**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సి బ్బంది తమ ఓటు హక్కు పోస్టల్ బ్యా లెట్ ద్వారా వినియో గించుకునే విధానం సులభతరం చేయా లని స్టేట్ టీచర్స్ యూనియన్ ఎస్టీయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మచ్చ శంకర్, బైరం హరికిరణ్, జిల్లా ఎన్నికల అధికారిని కోరారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. 317జీవో ద్వారా ఈ జిల్లాకు వచ్చిన ఇతర జిల్లా, నియోజకవర్గాల చెందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు వేరు వేరు నియోజకవర్గాల్లో ఎలక్షన్ డ్యూటీ కేటాయించినందున వారు తమ ఓటు హక్కు వినియోగంలో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని అన్నారు. ఎక్కడైతే డ్యూటీ అలాట్ కాబడిన కేంద్రంలో, లేదా తమ స్వంత నియోజకవర్గంలో పోలింగ్ కంటే ముందే వినియోగించుకునేలా సత్వర చర్యలు చేపట్టాలని కోరారు. 100 శాతం సిబ్బంది ఓటు హక్కు వినియోగించేలా అన్ని చర్యలు చేపట్టాలని కోరారు.

## ఘనంగా సత్యసాయి జయంతి

**శ్రీసత్యసాయి మందిరంలో సామూహిక సత్యసాయి, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు**

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :**



భగవాన్ సత్య సాయి 98వ జయంతి సందర్భంగా గురువారం జగిత్యాల పట్టణంలోని సత్యసాయి మందిరంలో సామూహికంగా సత్యసాయి శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలులో విశేష సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు. సత్యసాయి జయంతి సందర్భంగా సత్యసాయి సభ్యులు భక్తులు ఉదయాత్ పురం నగర్ సంకీర్తన నిర్వహించారు. అలాగే ఉదయం టవర్ వద్ద అల్పాహార పంపిణీ, బీద మహిళకు కుట్టు మిషన్ పంపిణీ, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సంస్థ కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మినారాయణ, కోటగిరి మహేందర్, ఎర్ర సత్తయ్య, గుండ రాజశేఖర్, తాటిపర్తి దశరథరెడ్డి, తోటు రామచంద్రం, చిటుమల్ల జయశ్రీ, బొడ్డ వసంత, బట్టు పద్మ, సామ రజిత, తాటిపర్తి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్‌గా గజ్జెల స్వామి

**పెగడపల్లి – ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్‌గా జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గజ్జెల స్వామిని నియమి స్తున్నట్లు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి



క్యాంపెనింగ్ వర్కింగ్ ప్రెజిడెంట్ మహేష్ గౌడ్ గురువారం ఉత్వర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ నా నియమాకానికి సహకరిం చిన పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తాటిచెట్టుపైనుంచి పడి గీతకార్మికుడు మృతి



**జఫర్‌గడ్, నవంబరు 23 ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పుగల్ గ్రామానికి చెందిన నాయిని కుమారస్వామి(50) ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి మృతిచెందిన సంఘటన గురువారం జరిగింది. సంఘటనకు సంబంధించి గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పుగల్ గ్రామానికి చెందిన కుమారస్వామి రోజుమాదిరిగానే గ్రామంలోల ఊరు చివరన గల దేవాలయం దగ్గరలోగల వనంలో తాటికల్లు తీయడానికి వెళ్లాడని, తాటిచెట్టు ఎక్కి దిగుతుండగా మోపు జారడంతో ఒక్కసారిగా పైనుంచి కిందపడడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. కాగా, మృతుడు కుమారస్వామికి భార్య సుజాత, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారని, వారు నిరుపేద కుటుంబానికి చెందిన వారని ప్రభుత్వం ఆర్థికంగా సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు, గౌడసంఘం నాయకులు కోరారు.

## ఆన్‌లైన్ గేమ్‌కు బానిసై యువకుడు మృతి



**నర్సంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త**

సెల్‌ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్ ద్వారా డబ్బులు పోగొట్టుకొని ఓ విద్యార్థి ఉరివేసుకొని మృతిచెందిన సంఘటన పట్టణంలో గురువారం చోటుచేసుకుంది. పట్టణంలోని మాదన్నపేట రోడ్డుకు చెందిన మిట్టపెల్లి ప్రశాంత్(17) లక్నెపెల్లిలోని బాలాజీ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. గత కొంత కాలంగా ప్రశాంత్ ఆన్‌లైన్ గేమ్‌కు అలవాటు పడి వివిధ యాప్‌ల నుండి డబ్బులు లోన్ తీసుకున్నాడు. లోన్ యాప్ నిర్వాహకుల ఒత్తిడి తీవ్రం కావడంతో తీవ్ర మనస్థాపానికి గురైన ప్రశాంత్ ఇంట్లో ఉరివేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## హార్వెస్టర్ ప్రమాదంలో రైతు మృతి



**నడికూడ,ప్రభాతవార్త:**

హార్వెస్టర్ ప్రమాదంలో ఆకుల సదయ్య అనే రైతు వయస్సు 54 మృతి చెందిన ఘటన నడికూడ మండలం దర్మారం గ్రామంలో జరిగింది.గ్రామస్తుల వివరాల ప్రకారం గ్రామపంచాయతీ సమీపంలో ఆగి ఉన్న హార్వెస్టర్ వాహనం వద్దకు ఆకుల సదయ్య వెళ్ళి మా పొలం కూడా కోయాలని డ్రైవర్‌తో మాట్లాడిన తర్వాత హార్వెస్టర్ డ్రైవర్ హార్వెస్టర్ ముందు భాగం కట్టర్‌ను లేపడంతో అక్కడే ఉన్న సదయ్యకు బలంగా తగిలింది.పక్కటెముకలకు బలంగా తాకడంతో తీవ్రంగా గాయపడ్డ సదయ్యను వరంగల్ ఎంజిఎం హస్పటల్‌కు తరలించగా మార్గ మధ్యలోనే మరణించినట్లు డాక్టర్‌లు నిర్ధారించారు.హార్వెస్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంతోనే చనిపోయాడని చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని సదయ్య కుటుంబ సభ్యులు ఆకుల మహేందర్ పోలీసులకు పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ ఎంపిపి కిషన్ నాయక్ కాంగ్రెస్‌లో చేరిక

**-పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**



**మహముత్తారం, నవంబర్ 23, ప్రభాతవార్త**

మహముత్తారం మండల మాజీ ఎంపిపి బానోత్ కిషన్ నాయక్ బిఆర్ఎస్ పార్టీ నుండి వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం మల్హార్‌రావు మండలం రుద్రారం గ్రామంలో బానోత్ కిషన్ నాయక్ శ్రీధర్‌బాబు సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన కిషన్ నాయక్‌ను శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కాటారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ముస్కుల సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అనాధలకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతం

***చౌటుప్పల్, నవంబర్ 23 ప్రభాతవార్త***

అనాధలకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతమని సామాజిక వేత్త సుదీర్ బిక్కుమల్ల, అత్తిలి వినయ్‌కుమార్, నవీన్, వినోద్‌లు అన్నారు. సివియర్ డిజబులిటి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కత్తుల బాలక్రిష్ణ అధ్యక్షతన 25 మంది వికలాంగులకు రూ.2 వేల విలువచేసే నిత్యావసర సరుకులను కండరాల క్షిణత, వెన్నుముఖ బాదితులు, తీవ్రమైన వైకల్యం కలిగిన వికలాంగులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. చిన్నకొండూరుకు చెందిన నెల్ల పారిజాత ఉపాది కోసం రూ.7 వేల విలువచేసే కుట్టు మిషన్ అందించారు. ఈ కార ్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రణయ్, వినోద్, దీపు తదితరులున్నారు.

## దళిత బహుజనుల అభ్యున్నతి కెసిఆర్‌తోనే సాధ్యం..

**– పెండెం ధనుంజయ్ నేత**

***మునుగోడు నవంబర్ 23 ప్రభాతవార్త***

దళిత బహుజనుల అభు య్నన్నతి కేవలం కెసిఆర్‌తోనే సాధ్యమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భీమగాని మహేష్‌గౌడ్,పెండెం ధనుంజయ్‌నేత అన్నారు. గురువారం వారు మండలంలోని అనేక గ్రామాల్లో దళిత బహుజనుల కుటుంబాలను కలిసి మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. దళితబంధు, బిసిబంధు, కళ్యాణలక్ష్మి, చేనేతబంధు, చేనేత మిత్రతోపాటు పారిశ్రామిక రంగంలో రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి రాష్ట్రంలో దళిత బహుజననాయకులను రాజకీయంగా, ఆర్థికంగా ఎదగనీయకుండా అనేక అడ్డంకులను సృష్టించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. దళిత బహుజనులకు సామాజికన్యాయం జరగాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో బిఎస్పీ పార్టీనుంచి బిఆర్ఎస్‌లో చేరిన పి.హరీష్,పి.సురేష్,ఈరవూరి జనార్ధన్,తీగల రమేష్,శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాకర్‌రెడ్డి విజయమే లక్ష్యంగా పని చేయాలి

***చండూరు,23నవంబర్,ప్రభాతవార్త:***

రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయమే లక్ష్యంగా ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న అన్నారు. గురువారం చండూరులో జరిగిన బూత్ ఇన్చార్జులు , గ్రామశాఖ అధ్యక్షులు , ప్రజా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కెసిఆర్ నాయకత్వాన్ని బలపరచాలని, అందుకోసం కారు గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ టియు జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడినడ, ఎత్తపు మధుసూదర్‌రావు, బిఎస్ రెడ్డి, పెండ్యాల గీత, నల్ల లింగయ్య, నందికొండ నర్సిరెడ్డి, చొప్పరి వెంకన్న, మాధగోని వెంకటేశం, జక్కల రవీందర్, బొమ్మరబోయిన వెంకటేశం, ఊరుగుండ్ల వెంకటేశ్వర్లు,పాండు ,దాసరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అనారోగ్యంతో ఇద్దరు మృతి





**గూడూరు, నవంబర్ 23, ప్రభాతవార్త**

అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ గూడూరుకు చెందిన ఇద్దరు వ్యక్తులు ఒకే రోజు మృతి చెందిన సంఘటన పట్టణంలోని వారి బంధువులను, మిత్రులను విషాదానికి గురిచేసింది. పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కోతి వెంకటనారాయణ, గూడూరులో స్వీట్‌షాప్ నిర్వాహకుడు నామని కోటేశ్వర్‌లు అనారోగ్యంతో భాధపడుతూ ఒకరు వరంగల్‌లో మరొకు హైదరాబాద్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందారు. వారి మృతి పట్ల పలువురు తమ సంతాపం వ్యక్తం చేసారు.

## కాళేశ్వరంలో భగవన్నామ సంకీర్తన కార్యక్రమం

**కాటారం (కాళేశ్వరం), నవంబర్ 23, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో ప్రతాపమారుతీ భజన మండలి వారిచే భగవన్నామ సంకీర్తనలను సాయంత్రం 7:30నుండి ఉదయం 10:30వరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్తీకమాసం ఏకాదశి పవిత్రమైన పర్వదినం రోజున భక్తులు ఉపవాస ధీక్షలతో, అల్పహారాలతో భక్తి పారవశ్యంతో ఉంటారని తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలని తెలిపారు.

## గుండెపోటుతో ప్రజాపక్షం రిపోర్టర్ మృతి



**రాయపర్తి, నవంబర్ 23, ప్రభాతవార్త**

రాయపర్తి మండల సీనియర్ జర్నలిస్ట్ ప్రజాపక్షం రిపోర్టర్ వలబోజు రవీందర్(51) గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు.మృతినికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.


Format C-1

*(for Candidate to publish in Newspapers, TV)*

Declaration about criminal cases
(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : GANDRA VENKATA RAMANA REDDY
H.No:-6-155, BHUPALPALLY (V&M)
JAYASHANKAR BHUPALPALLY DIST-506169

Name of political party : BHARAT RASHTRA SAMITHI

Name of Election : GENERAL ELECTION TO TELANGANA LEGISLATIVE ASSEMBLY-2023

*Name of Constituency : 108-BHUPALPALLE

I GANDRA VENKATA RAMANA REDDY (name of candidate), a candidate for the abvoementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)Pending criminal cases

| Sl.No | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | JFCM Bhupalpally (Charges are not framed) | FIR No:119/2009 P.S.Bhupalpally, Jayashankar, Bhupalpally | -PENDING- | 171(E), 171(F) and 188 IPC Offence of Bribery, undue influence and disobedience to order duly promulgated by public servant |

(B)Details about cases of conviction for criminal offences

| Sl.No | Name of Court & date(s) of Order(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| -NA- | -NA- | -NA- | -NA- |

S/d
GANDRA VENKATA RAMANA REDDY
BRS- CANDIDATE
108-BHUPALAPALLI




# కేసిఆర్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో ప్రజలను మభ్యపెడుతోంది

**-బిఆర్ఎస్ పాలనలో ఒక్కరికి రేషన్‌కార్డు ఇచ్చిన ధాఖలాలు లేవు**

**-నియోజకవర్గ ప్రాంతాన్ని రౌడీరాజ్యంలాగా మార్చారు**

**-ఓటమి భయంతోనే బిఆర్ఎస్ భౌతిక దాడులకు పూనుకుంటుంది**

**-కార్నర్ మీటింగ్‌లలో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు**



**కాటారం/మహముత్తారం, నవంబర్ 23, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి కేసిఆర్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలని అబద్ధపు ప్రచారాల హామీలతో హభ్యపెడుతుందని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. కాటారం మండలంలోని శంకరాంపల్లి, మహ ముత్తారం మండలంలోని జీలపల్లి, పర్లపల్లి, లింగాపూర్, మాదారం, కొర్లకుంట, శ్రీపాద కాలనీలలో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొని కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. గడచిని 10సంవత్సరాల నుండి ఏఒక్కరికి రేషన్‌కార్డు ఇవ్వకుండా డబుల్ బెడ్‌రూం ఇండ్ల పేరుతో పది ఏండ్లు గడిపారని విమర్శించారు. చదువకునే విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. ఒకవైపు రూతుబంధు ఇచ్చుకుంటూ మరోవైపు ఎరువులకు, పురుగు మందులకు అధిక రేట్లు పెంచి తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్నారన్నారు. ప్రశాంతంగా ఉన్న మంథని నియోజకవర్గ ప్రాంతాన్ని రౌడీ రాజ్యంలాగా మార్చాడని, ప్రశ్నించిన వ్యక్తులని నడిరోడ్డు మీద హత్యలు జరిపించి హతమార్చాడన్నారు. మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఓటమి భయంతో భౌతిక దాడులు చేస్తున్నాడని ఆరోపించారు. ఒకసారి అవకాశ: ఇచ్చి తప్పు చేశామని మళ్లీ అవకాశం ఇవ్వమని మీముందుకు వస్తున్నాడని, ప్రజలు ఆలోచన చేసి వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ప్రజల సంక్షేమ పార్టీ అంటే కాంగ్రెస్ పార్టీ అని, కావున ప్రజల ముందుకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ ఫథకాలను తీసుకొచ్చిందన్నారు. ఆరుగ్యారంటీ పథకాలను ప్రజలకి క్లుప్తంగా వివరించి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన కేవలం 100రోజుల్లోనే ఆరు గనఆయరంటీ పథకాలను అమలులోకి తీసుకొచ్చి బడుగుబలహీన సంపన్న వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈనెల 30తారీఖున జరుగనున్న ఎన్నికల్లో శ్రీధర్‌బాబు చేతి గుర్తు మీద ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కాటారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, శంకరాంపల్లి సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, రాష్ట్ర మహిళా కార్యదర్శి అంగోతు సుగుణ, మంత్రి రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మహముత్తారం మండలం నుండి రాష్ట్ర క్యాంపెనింగ్ కమిటీ జాయింట్ కన్వీనర్ ఇనుకొంగ వెంకటరెడ్డి, పీసీసీ సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్య, మండల అధ్యక్షుడు పక్కల సడవలి, మండల ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాపు, ఎంపిపి రత్నం సుబద్ర, జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య, ఎస్టీసెల్ అధ్యక్షుడు అనుప వెంకటయ్య, కో-ఆప్షన్ మెంబర్ నజీర్ ఖాన్, మాజీ జడ్పీటీసీ మడిపల్లి సమ్మయ్య, మాజీ సర్పంచ్ ముక్కెర రాంనారాయణ గౌడ్, నాయకులు మేడిపల్లి రామయ్య, తాటి లచ్చయ్య, పోచయ్య, యూత్ అధ్యక్షుడు జాటోత్ వంశీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

**-ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి -కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి -బోర్లగూడెంలో పోలీసుల కార్డెన్‌సర్చ్**



**మహముత్తారం, నవంబర్ 23, ప్రభాతవార్త**

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మహముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలో కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్‌సర్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, సిఐ పొన్నమనేని రంజిత్ రావు మాట్లాడారు. రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. మావోయిస్టులకు ఎవరూ సహకరించకూడదని తెలిపారు. సంఘ విద్రోహులపై, వివిదాలకు పాల్పడే వ్యక్తులపై పోలీసులు ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఎవరూ కూడా అనవసరపు అల్లర్లకు పాల్పడవద్దని, అట్టి కేసులు ప్రత్యేకంగా ఉంటాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఎన్నికలను ఎలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునే విధంగా సహకరించాలని అన్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు కాటారం, మహదేవపూర్ ఎస్ఐలు మ్యాక అభినవ్, రాజ్‌కుమార్, ప్రొబేషనరీ ఎస్ఐ ప్రసాద్, పోలీస్ సిబ్బంది, సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చేరిక

**-పార్టీలోకి స్వాగతించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**



**మల్హార్‌రావు, నవంబర్ 23, ప్రభాతవార్త**

మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయిని రాజయ్య, తెలంగాణ ఉద్యకారుడు, వార్డు సభ్యుడు దేవేందర్‌తో పాటు 20మంది ముఖ్య కార్యకర్తలు ఎస్టీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లకావత్ సవేందర్ ఆధ్వర్యంలో ఏఐసీసీ కార్యదర్శి, మాజీమంత్రి, ఎన్నికల మ్యానిఫేస్టో కమిటీ చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి శ్రీధర్‌బాబు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొండ రాజమ్మ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం క్రాంతి కుమార్, గ్రామకమిటీ బూత్ అధ్యక్షుడు వేల్పుల మహేందర్, కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు లాకావత్ తిరుపతి, కందుగుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి సాధ్యం

**-బిజేపి మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్**



**చిట్యాల, నవంబర్ 23, ప్రభాతవార్త**

డబుల్ ఇంజన్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బిజేపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. మండలంలోని అందుకుతండా, ఒంటిప్పతండ గ్రామాలలో బిజేపి అభ్యర్థి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి గెలుపు కోరుతూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం ప్రజాసంకట పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పేర్లు మార్చి గొప్పలు చెప్పుకుంటుందని మండిపడ్డారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, సీనీయర్ నాయకుడు చెక్క నరసయ్య, ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల రాజు, మండల నాయకులు సంజీవరెడ్డి, రఘుపతి, మండల నాయకురాలు సమ్మక్క, బూత్ అధ్యక్షుడు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇండ్లలో ఉంటూ కాంగ్రెస్‌ను విమర్శించడం తగదు

**-9ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో రేషన్‌కార్డుల ఊసేలేదు**

**-కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో పేదవారికి అండగా ఉంటాం**

**-మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



**మల్హార్‌రావు, నవంబర్ 23, ప్రభాతవార్త**

బిజేపి, బిఆర్ఎస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్లలో నివాసముంటూ కాంగ్రెస్‌ను విమర్శించడం తగదని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం మండలంలోని అన్సాన్‌పల్లి, నాచారం గ్రామాలలో శ్రీధర్‌బాబు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..బిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తామన్న డబుల్‌బెడ్ రూంలు మండలంలోని ఏగ్రామాల్లో ఎంతమందికి వచ్చాయో చెప్పాలని సవాల్ విసిరారు. 10సంవత్సరాలుగా కొత్త రేషన్‌కార్డులు ఒక్కటి కూడా ఇవ్వకపోగా కనీసం కార్డులలో పేర్లను కూడా నమోదు చేయలేదని విమర్శించారు. చేతగాని బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు చేయలేదని, తరుగు పేరిట రైతులను మోసం చేశారని, తాము గెలిచిన వెంటనే రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో పేదవారికి అండగా ఉంటామని శ్రీధర్‌బాబు అన్నారు. అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తామన్నారు. నిత్యావసర ధరలు సామాన్య జనానికి అందుబాటులో లేవని అన్నారు. కాంగ్రెస్ హయంలో రూ.185లకే అమ్మ హస్తం పేరిట నిత్యవసర సరుకులు అందజేశామన్నారు. కాంగ్రెస్ రాగానే సన్న బియ్యం, అర్హులకు రేషన్‌కార్డులు అందిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినా 15రోజుల్లో మేనిఫేస్టోలో ప్రకటించిన ఆరు హామీలను అమలు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బడితల రాజయ్య, ఎంపిపి చింతలపల్లి మల్హార్‌రావు, జడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడపగడపకు బిఆర్ఎస్ పథకాలు



**మల్హార్‌రావు, నవంబర్ 23, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలో మహిళా నాయకురాలు సుంకరి రాణి ఆధ్వర్యంలో సుమారు 100మంది మహిళలతో కలిసి గడపగడపకు బిఆర్ఎస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. పంటపొలాల్లో పని చేస్తున్న అక్కచెల్లెల దగ్గరికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో భాగంగా సుంకరి రాణి మాట్లాడారు. మండలానికి, గ్రామానికి ఎంతో అభివృద్ధి పనులు చేసిన పుట్ట మధును గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యురాలు కేసార భారతి, ఆకుల రజిత, శనిగరం రవళి, సమ్మక్క, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెక్ పోస్టును ఆకస్మిక తనిఖీ చేసిన వ్యయ పరిశీలకులు

ప్రభాతవార్త- సుబేదారి:
వరంగల్ వెస్ట్ పరిధిలో గల కాజీపేట, డీజిల్ కాలనీ, సిఎస్ఆర్ గార్డెన్ వద్ద గల చెక్ పోస్టును వ్యయ పరిశీలకులు రాహుల్ పంజాబ్ రావు గవడే గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బంది, బిఎస్ఎఫ్ పోలీసులకు పలు సూచనలు చేశారు. వాహన తనిఖీల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. పోలీస్ వాహనాలతో సహా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన వాహనాలను సైతం తనిఖీ చేయాలన్నారు. సీసీ కెమెరాల పని తీరును



ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. అక్రమ తరలింపులను గుర్తించినట్లయితే వాటిని సీజ్ చేసే సమయంలో వీడియోగ్రఫీ చేయించాలన్నారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు, వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రావాణాను అరికట్టాలని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా సిరికొండ

**-ఉత్తర్వులు జారీ చేసిన కృష్ణయ్య**

పరకాల, నవంబర్ 23, ప్రభాతవార్త
జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడిగా పరకాల పట్టణానికి చెందిన సిరికొండ శ్రీనివాస చారిని నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కృష్ణయ్య ప్రతి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ సమక్షంలో నియామక పత్రం అందజేశారు. ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస చారి మాట్లాడుతూ తనపై నమ్మకంతో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ



ఉపాధ్యక్షునిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రెడ్డిమల్ల సత్యనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో బీసీ సంఘాన్ని మరింత బలోపేతం చేసి, బీసీ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షునిగా శ్రీనివాస చారిని నియమించినందుకు పరకాల పట్టణ విశ్వ బ్రహ్మణుల సంఘం, జేసీ నాయకులు, బీసీ యువజన సంఘం తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న డిప్యూటి డైరెక్టర్ స్టేట్ ఆడిటర్



ప్రభాతవార్త- బాలసముద్రం:
వరంగల్ మహానగరంలో చారిత్రాత్మకంగా ప్రసిద గాంచిన భద్రకాళి అమ్మ వారిని గురువారం డిప్యూటి డైరెక్టర్ స్టేట్ ఆడిట్ వేణు మాధవరెడ్డి ఆలయ సహాయ కమీషన్, కార్యనిర్వహణ అధికారి శేషు భారతి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆది శంకరాచార్యులను వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం దేవాలయ మహామండపంలో వేణుమాధవరెడ్డికి అర్చకులు మహదాశివచనం నిర్వహించారు. ఈవో శేషుభారతి అమ్మవారి శేష వస్త్రాలు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేణుమాధవరెడ్డి, వెంట అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్లు లావణ్య, రవిప్రసాద్, సీనియర్ ఆడిటర్లు సదాలక్ష్మి, దయానంద్, శ్రీసతన్, ఆనంద్, జూనియర్ ఆడిటర్లు ప్రణయ్‌కుమార్, నాగరాజు, రమ్యకృష్ణ, అక్షయకుమార్, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాన్సర్ మహమ్మారిపై అవగాహన ర్యాలీ




ప్రభాతవార్త- సుబేదారి:
హనుమకొండ వడ్డేపల్లిలోని పింగిలి డిగ్రీ, పీజీ కళాశాలలో మైక్రో బయాలజీ విభాగానికి చెందిన విద్యార్థులు క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. క్యాన్సర్ వ్యాధి నివారించాలంటే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి పొగాకు గుట్కా సిగరేట్ మద్యం మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని శుభ్రమైన కూరగాయాలను ఉపయోగించాలని ఆర్గానిక్ వ్యవసాయం చేయాలని విద్యార్థులు ప్లేకార్డ్స్, నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పింగిలి కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జైవీర్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించిన తల్లి, భార్య

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 23:*
నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డిని గెలిపించాలని కుందూరు జైవీర్‌రెడ్డి తల్లి కుందూరి సుమతి, భార్య అనుశ్రీలు గురువారం హాలియాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎడమ కాల్వ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటిరెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, చింతల చంద్రారెడ్డి, చింతల దిప్తీ, గౌని సుధారాణిరాజారమేష్‌యాదవ్, అన్నెపాక శ్రీను, వెంపటి శ్రీనివాస్, పొదిల కృష్ణ, జూపల్లి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మాలే అరుణసత్యనారాయణరెడ్డి, చల్లా మట్టారెడ్డి, చెరుపల్లి ముత్యాలు, మురళి, కూనరెడ్డి కృష్ణారెడ్డి, పాంపాటి శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన హాలియా మున్సిపాలిటీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 23:*
హాలియా మున్సిపాలిటీ పట్టణ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ షకీల్‌బాబా గురువారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ సీఎల్‌పీ నేతకుందూరు జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా జానారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మజహార్ మొయినుద్దీన్, చెరుపల్లి ముత్యాలు, చల్లా మట్టారెడ్డి, గోపిశెట్టి సైదులు, షేక్ అన్వరుద్దీన్, దుబ్బా అనిల్, ఎడ్ల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బర్రెలక్కపై దాడి హేయమైన చర్య : కేవీపీఎస్

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 23:*
కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న దళిత నిరుద్యోగ యువతి శిరీష(బర్రెలక్క)పై జరిగిన దాడి హేయమైన చర్య అని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

# హన్మకొండ వార్త

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు




రాయపర్తి, నవంబర్ 23, ప్రభాతవార్త
మండలంలోని శివరామపురం గ్రామంలోని సుభాష్ తండకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం బాదవత్ లచ్చు నాయక్, లకావత్ బాలు, భూక్యా విష్ణు కాంగ్రెస్ పార్టీ వీడి మండల ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధికార ప్రతినిధి తాల్లపల్లి సంతోష్ గౌడ్, సర్పంచ్ చెదుపాక కుమార్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు జగన్ నాయక్, నాగపూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి తోట ధ్వంసం



ఏటూర్‌గాగారం, నవంబర్ 23, ప్రభాతవార్త:
మండల కేంద్రానికి చెందిన ఓ మిర్చి రైతు తోటను గుర్తు తెలియని వ్యక్తులు మండలు విరిచి తోట మొత్తం ధ్వంసం చేసిన సంఘటన బుధవారం రాత్రి జరిగింది. అటిక సతీష్ అనే రైతు సాగు చేసుకుంటున్న మిర్చి తోటను బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంస చేశారని తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి నిందితులను శిక్షించి తనకు పంట నష్టం ఇప్పించి న్యాయం చేయాలని బాధితుడు తెలిపాడు.

## 25న ఆలయంలో శనిత్రయోదశి ప్రత్యేక పూజలు

గార్ల, నవంబర్23 ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని పుట్టకోట బజారులోని శ్రీకోదండ రామచంద్రస్వామి ఆలయంలో 25న శనివారం శనిత్రయోదశి ప్రత్యేక పూజలు నిర్వహించబడునని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ప్రతినెల త్రయోదశి శనివారం రావడం అరుదుగా వస్తుందని, శ్రీకోదండ రామచంద్రస్వామి ఆలయంలం ప్రతిష్ఠించి ఉన్న నవగ్రహమండపంలోని శనీశ్వరస్వామికి భక్తులచే తైలాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించబడునని తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శనీశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించుకోగలరని ఆయన కోరారు.




# ప్రజలారా దగా చేసిన బిఆర్ఎస్,బిజెపి పార్టీలను ఓటించండి

**నర్సంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త**

ప్రజలారా దగా చేసిన బిఆర్ఎస్,బిజెపి పార్టీలను ఓటించండని హన్మకొండ,వరంగల్ జిల్లాల కన్వీనర్ మరియు రాష్ట్ర స్టీరింగ్ కమిటీ మెంబర్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు.గురువారం తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ కరపత్రం ఆవిష్కరణ సందర్భంగా ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ దోపిడీ,అవినీతి పాలనతో 10 సంవత్సరాలు దోచుకున్న కల్వకుంట్ల ప్రభుత్వాన్ని అందులో భాగస్వాములైన నాయకులందరినీ ఓడించాలని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ వరంగల్ హనుమకొండ జిల్లాల పిలుపునిస్తున్నది. తెలంగాణ రాష్ట్రాన్ని కోరుకున్న ఉద్యమకారులకు, ప్రజలకు ప్రజాస్వామ్య పాలన, జీవనోపాదులు, నిరుద్యోగులకు ఉద్యోగాలు,చిన్న సన్నకారు మధ్యతరగతి రైతులకు సాగునీరు అన్ని జిల్లాల సమగ్ర అభివృద్ధిని అందరినీ సరైన ఆదాయం,ఉచిత విద్య,వైద్యం మొదలగు అనేక ఆశయాలతో ఉద్యమాలు చేసి ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న ప్రజల ఆశయాలను,ఆకాంక్షలను,ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి వందల కోట్ల రూపాయల సంపదను వందలాది ఎకరాల భూములను బిఆర్ఎస్ నాయకులు సొంతం చేసుకున్నారు. నీటి ప్రాజెక్టులలో వేల కోట్ల రూపాయల కాకతీయ మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టులలో కల్వకుంట్ల ప్రభుత్వం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడింది.రాష్ట్రంలో నిరంకుశ పాలన అమలుపరిచి ప్రశ్నించిన వారిని అణిచివేసి నిర్బంధించింది.ఆదివాసీ గిరిజనుల పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా ఆదివాసి



గిరిజన ప్రజలను అక్రమ కేసులు పెట్టి కేసీఆర్ ప్రభుత్వం చిత్రహింసలకు గురిచేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిజెఏసీ జనగాం కుమారస్వామి, టిపిజెఏసీ ఉమ్మడి వరంగల్, హన్మకొండ జిల్లాల కో కన్వీనర్ బి.రమాదేవి, టిపిజేఏసి వరంగల్ జిల్లా బాధ్యులు బాలరాజు పాల్గొన్నారు.

# లంబాడి జాతిని హేలన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు

**ఖానాపురం, నవంబర్ 23, ప్రభాతవార్త**

లంబాడీలను చులకనగా చూస్తూ చుక్క, ముక్కకు ఆశపడే జాతి అని అవమానపరిచేలా రేవంత్‌రెడ్డిని ఓటుతో బుద్ధిచెబుతామని ఓడీసీ ఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారాయణ కేడు జిల్లాలో జరిగిన కాంగ్రెస్ సభలో లంబాడీల కుల దైవమైన సేవాలాల్ మహారాజ్ ఫోటోను బహూకరిస్తుంటే ఫోటోను పక్కకు నెట్టేసి లంబాడీ నాయకులను నెట్టేసి దురుసు ప్రవర్తన



చూపించాడన్నారు. తెలంగాణ జాతి మొత్తం ఏకమై కాంగ్రెస్ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. రేవంత్‌రెడ్డి లంబాడీ జాతికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు భూక్యజగన్‌నాయక్, ఖానాపురం మండల సర్పంచ్‌లు బాదావత్ బాలకిషన్, గుగులోతు సుమన్‌నాయక్, భూక్య పద్మావతి వెంకన్న నాయక్, మండల యూత్ అధ్యక్షులు బానోతు శ్రీనివాస్‌నాయక్, నాయకులు తేజావత్ బాలు నాయక్, తేజావత్ సురేష్‌నాయక్, అజ్మీర వినోద్‌నాయక్, దేవేందర్‌నాయక్, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ఖానాపురం, నవంబర్ 23, ప్రభాతవార్త**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం సీఈవో అంజనేయులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని, తేమశాతం 17 ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజు, వినయ్, వీరేష్, హమాలీలు దేవా, కుమార్, లింగయ్య, రూప్‌సింగ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి 50 మంది బీఆర్ఎస్‌లోకి చేరిక



**ఏటూర్‌గాగారం, నవంబర్ 23, ప్రభాతవార్త:**

ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని 12వ వార్డుకు చెందిన మాజి వార్డు మెంబర్ వావిలాల ఎర్ర ముత్తయ్య కాంగ్రెస్ పార్టీని వీడి గురువారం బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు సుమారు 50 మంది బీఆర్ఎస్ కండువాలు కప్పుకున్నారు. వీరికి ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు (లక్ష్మణ్) వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. వలీ బాబా,ఖాజా పాషా, శివాలయం చైర్మన్ తాడూరి రఘు, రైతు కోఆర్డినేటర్ దనపునేని కిరణ్, సప్పిడి రాంనర్సయ్య, శ్రీనివాస్, రామకృష్ణ, లాలు తదితరులు పాల్గొన్నారు.

## వెలిసిన మవోయిస్టు పోస్టర్లు





**వెంకటాపురం(నూగూరు), నవంబర్23,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని టేకులబోరు సమీపంలోని బల్లకట్టు వద్ద సాయత్రం సమయంలో ప్రదాన రహదారి వెంబడి మవోయిస్టుల వారోత్సవాల సంబందించిన కరపత్రాలు వెలవడం కలకలం సృష్టించింది.ఆ కరపత్రాల్లో మవోయిస్టులకి సంబందించిన 23వ పిఎల్‌జిఎ వార్షికోత్సా వాలు విజయవంతం చేయలని విప్లవోద్యమాన్ని నిర్మూలించడానికి కమోండో,డ్రోన్,హెలికాప్టర్ బాంబు దాడులని పిఎల్‌జిఎ సహసోపేతంగా తిప్పికోట్టి పార్టీని ప్రజలని రక్షించుకుందాం అని,గ్రామాలల్లో ఇన్ఫార్మర్ వ్యవస్థను ద్వసం చేసి గ్రామస్థాయి కమీటీలని బలోపేతం చేసి ప్రజలన సంఘటితం చేస్తాం అని పోలీసుల క్యాంప్‌లకు,బుటకపు ఎన్‌కౌంటర్లకి, ప్రభుత్వం బూటకపు అభివృద్ధి కి వ్యతిరేఖంగా ప్రజలని విస్తృతంగా కదిలించాలని డిశంబర్ 2 నుండి 8 వరకు జరిగే వారోత్సా వాలను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరు గెరిల్లా ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని ఆకరపత్రాల్లో పేర్కొన్నారు.ఎన్నికలు సమయం సమీపిస్తున్న సమయంలో మవోయిస్టు వారోత్సా వాలకి సంబందించిన పోస్టర్లు వెలవడంతో ఏజెన్సీ లో అలజడి మొదలైంది పోలింగ్‌కి దగ్గరకి వస్తుండంతో పాటు మవోయిస్టుల వారోత్సా వాలు సైతం దగ్గర్లో ఉండడంతో ఎప్పుడు ఏం జరుగుతుంది అని గిరిజన గ్రామాలు గిరిజన గ్రామాల్లో భయం నెలకోంది ఇంతకి ముందు పోస్టర్లు వెలవని ప్రదేశంలో పోస్టర్లు దర్శనం ఇవ్వడం,ఇప్పటికే యాక్షన్ టీమ్‌లు సంచరిస్తున్నాయి అని పోలీసులు పోటోలతో పోస్టరులు విడుదల చేయడంతో ఎజెన్సీ లో ఏం క్షణంలో ఏం జరుగుతుంది అనే భయంలో సామాన్యులు ఉన్నారు.

## 3వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన టిఆర్ఎస్ మహిళలు

**నర్సంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త**



పెద్దన్న గెలుపు కోసమై నర్సంపేట 3వ వార్డులో ఇంటింటా ప్రచారం టౌన్ టిఆర్ఎస్ మహిళా ఇన్చార్జ్ దార్ల రమాదేవి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. పెద్దన్నకు తను చేసే అభివృద్ధికి ప్రతి ఒక్కరం ఓటు వేస్తామని 3వ వార్డు ప్రజానీకం ముక్తకంఠంతో చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బీరం నాగిరెడ్డి రజిత, రెడ్డి, టౌన్ మహిళా అధ్యక్షురాలు వాసం కరుణ, వడ్లకొండ స్వరూప, సరిత, శైలజ, రేణుక, సరళ, టౌన్ మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## పెద్ది గెలుపొందాలంటూ దుర్గామాత గుడిలో పూజలు



**చెన్నారావుపేట, నవంబర్ 23. ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల్లో నర్సంపేట ఎమ్మెల్యేగా పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపొందాలంటూ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం పూజలు నిర్వహించారు. ఈ మేరకు బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చెన్నారావుపేట గ్రామ శివారు ఈర్యతండాలో దుర్గామాత గుడివద్దకు చేరుకున్నారు. ఆలయంలో పూజలు నిర్వహించారు. అభివృద్ధి ప్రధాత పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇందుకు దుర్గామాత ఆశిస్సులు ఉండాలని వారు వేడుకున్నారు. అనంతరం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, జున్నుతుల రాంరెడ్డి, జడ్పికోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, మాజీ సర్పంచ్ హంస విజయరామరాజు, భద్రునాయక్, మహేందర్‌రెడ్డి, మూడు రమేష్, నరేందర్, రాసమల్ల సతీష్, గుగులోతు రాజు, గట్ల క్రిష్ణయ్య, కుమారస్వామి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## 8వ రోజు కొనసాగిన మండల పూజా మహాన్నదానం

**నర్సంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త**



స్థానిక నర్సంపేట పట్టణంలో శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో ఎనిమిదవ రోజు మహాన్నదాన కార్యక్రమంలో దాతలుగా అల్లంకి రాజేశ్వర్, రాధిక దంపతుల కుమార్తె ఉషశ్రీ జన్మదిన వేడుక సందర్భంగా ఆలయ చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి అయ్యప్పస్వామి విగ్రహానికి అభిషేకాలు చేస్తూ పూలు, కుంకుమ, పసుపు, అగరత్తులతో జ్యోతి ప్రజల చేస్తూ నైవేద్యం సమర్పించారు. మాలదర స్వాములకు భక్తులకి ఘనంగా మహాన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, శంకర య్య, భూపతి లక్ష్మినారాయణ, దొడ్డ వేణు, మల్యాల రాజు, భరత్, శ్రీధర్, రాము, గోపి, లక్ష్మి ఆలయ బృందంతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాద కరంగా రోడు..





**-ఇసుక లారీలతో నాశనం అవుతున్న రోడ్లు, వంతెనలు**

**-అడ్డు అదుపు లేకుండా నడుపుతున్న ఓవర్ లోడ్ లారీలు**

**-చేతులెత్తేసిన అటవీ శాఖ చెక్‌పోస్టుల వ్యవహారం**

**-చిన్న చితక వాహనాలకు ప్రమాదకరమైన జలగలంఛ**

**-ఆర్ అండ్ బీ శాఖ, ఉన్నతాధికారి ఆదేశించినా ఫలితం లేదు**

**మేడారం, ప్రభాతవార్త :**

వామ్మో .. జలగలంఛ రోడ్డునా .. ఎంత ప్రమాదకరంగా ఉందో అని ప్రయాణికులు భయపడుతున్నారు. వాహనంలో ప్రయాణించి వాగు దగ్గరకు వెళ్ళగానే పెద్ద గొయ్యి ఉంటుంది. దాని లోపలికి దిగి పైకి ఎక్కితేనే సురక్షితంగా బయటకు వస్తాం. జలగలంఛ వంతెనపై ఈ విధంగా ప్రయాణం సాగుతుంది. వేగంగా వెళితే గోతిలో పడితే బొక్కలన్ని విరిగి వాహనం ఎగిరి పడుతుంది. వందలాది ఇసుక లారీలు అధిక లోడ్‌తో ఈ రోడ్డు నుండి వెళ్తున్నాయి. దీంతో రోడ్డు ధ్వంసం కావడం వాగులపై వంతెనలు కూలడం జరుగుతున్నాయి. ఈ క్రమంలో జలగలంఛ వంతెన కూడా ప్రమాదకరంగా మారింది. ఎన్నో ఇసుక లారీలు, ఇక్కడ బోల్తా పడ్డాయి. గంటల తరబడి అడవిలో వాహనాలు నిలిచి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. హైవే రోడ్డుపై ములుగు నుండి నుండి ప్రయాణించింది ఒక భాగమైతే జలగలంఛ వాగు వద్దకు రాగానే అర చేతిలో ప్రాణాలు పెట్టుకుని దాటాల్సి వస్తుంది. భద్రాచలం వైపు నుండి వెంకటాపురం, ఛత్తీస్‌ఘడ్ మీదుగా పొరుగు రాష్ట్రాలకు చెందిన వందలాది మంది పర్యాటకులు సెలవు దినాల్లో వస్తుంటారు. మేడారం, లక్నవరం, దామెరవాయిలోని రాకాసి గుహలు, తిలకించుటకు వస్తున్నారు. ఈ వాగు వద్దకు రాగానే ప్రయాణం ప్రాణాంతకం అవుతుందం టున్నారు.

**-ఇసుక లారీలతోనే రోడ్లు, వంతెనలు పోయేది**


వందలాది ఇసుక లారీలు నిత్యం ఓవర్ లోడ్‌తో ఈ హైవే రోడ్డు వెంబడి పోతున్నాయి. అధిక బరువు వలన రోడ్డు పగిలిపోయి పాడవ్వడం, జలగలంఛ వాగుపై రోడ్డు దీనికి సమీపంలోని మొండ్యాలతోడు కల్వర్ట్ కూడా కూలింది. తాత్కాలిక మరమ్మత్తులు చేయించి చేతులు దులుపుకున్నారు. ఇప్పుడు అడపా దడపా కురిసిన వర్షాలకు రోడ్డంతా కొట్టుకుపోయింది. అదే వంతెన మీద నుండి వాహనాలు వెళ్తున్నాయి. పెద్ద గొయ్యి పడింది. ఇసుక లారీలు కూడా పోతున్నాయి. ఎప్పుడు కూల్తుందో తెలియని పరిస్థితి ఉంది. చిన్నవాహనాలు పోవాలంటే అర చేతిల్లో ప్రాణాలు పెట్టుకుని దాటుతున్నారు.

**-జిల్లా అధికారుల నిర్లక్ష్యమే కారణం**

జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదని, వాళ్ళ నిర్లక్ష్యమే కారణమని ఆరోపణలు వస్తున్నాయి. జిల్లా అధికారులు కూడా ఏటూరునాగారం, భద్రాచలం వెళ్ళినట్లు అయితే ఏజెన్సీ ప్రాంతంలోని తాడ్వాయి, మంగపేట, వాజేడు ఏరియాలకు వెళ్ళినట్లు అయితే కలెక్టర్‌లు, జిల్లా పోలీసు అధికారులు కూడా జలగలంఛ వంతెన మీద నుండే ప్రయాణిస్తుంటారు. అక్కడికి రాగానే ఎలాగో ఒకలాగా వంతెన దాటి వెళ్తుంటారు. కానీ ప్రయాణికుల కోసం పట్టించుకున్న దాఖలాలు లేవంటున్నారు. వర్షాలు కురిస్తే కాస్త ఉన్న వంతెన కూడా కూలిపోతుంది. రాత్రి సమయంలో అయితే వాహనాలు అడవిలో ఆగాల్సిందే. గంటలు తరబడి, పిల్లా పాపలతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతుంటారు.

## దళితుల, వెనకబడిన వర్గాల వద్ద సాగు భూములకు హక్కులు కల్పించరా

**-సాగు భూమి పట్టాలు ఇవ్వకుంటే దళితుల, వెనకబడిన వర్గాల ఆర్థిక అభివృద్ధి ఎలా సాధ్యం -ఎన్నికల ప్రచారంలో దళితుల, వెనకబడిన వర్గాల భూపట్టాలపై మాట్లాడని ఎమ్మెల్యే అభ్యర్థులు**



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

ఏజెన్సీ ప్రాంత దళితుల, వెనకబడిన వర్గాల ఆర్థిక పరిస్థితులు రోజు రోజుకు అద్వానంగా మారుతున్నాయి. దళితుల, వెనకబడిన తరగతుల ఆర్థిక అభివృద్ధి సాధించాలంటే దళిత బంధు పథకంతో పాటు దళితులకు వారి వద్ద ఉన్న సాగు చేసుకుంటున్న ఫారెస్ట్, రెవెన్యూ, ఇనాం, అసైన్డ్ భూములకు ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకొని భూ హక్కులు కల్పించాలి. అప్పుడే దళితులు, వెనకబడిన వర్గాల ప్రజలకు నిజమైన ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుంది. దళితుల, వెనకబడిన కులాల రైతుల వద్ద సాగు భూములు ఉంటాయి. కానీ వాటికి పట్టాలు కాని ఇలాంటి హక్కు పత్రాలు, కాని గత ప్రభుత్వాలు ఇప్పటివరకు కల్పించలేదు. దీంతో దళితులు వెనకబడిన వర్గాలకు ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకాలకు దళితులు వెనకబడిన వర్గాల ప్రజలు అనర్హులుగా మారుతున్నారు. దీంతో ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు దళితులకు, వెనకబడిన తరగతులకు అందని ద్రాక్షల మారుతున్నాయిని, ఏజెన్సీ దళితుల వద్ద, వెనకబడిన వర్గాల వద్ద రెవెన్యూ, అసైన్డ్, ఇనాం భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కానీ దళిత, వెనకబడిన తరగతుల కుటుంబాలకు ఆ భూములకకు హక్కు పత్రాలు కానీ పట్టా పాస్ బుక్‌లు ప్రభుత్వాలు ఇవ్వకపోవడం వలన వారికి బ్యాంకు రుణాలు పొందలేని పరిస్తితి నెల కొంది. అలాగే రైతుబంధు, రైతు బీమా, వర్తించదు, ఇందిరా జలప్రభ బోర్లు వేసుకోవడానికి అవకాశం ఉండదు, వారు సాగు చేసు కుంటున్న చేనుకు నీటి సదుపాయం కొరకు కరెం టు సర్వీస్ కావాలన్నా పట్టా బుక్కు అత్యవసరం పంట బీమా, ప్రభుత్వం ప్రవేశపెట్టే సబ్సిడీ వ్యవసాయ యంత్రాలు అలాగే సబ్సిడీతో కూడిన ఆయిల్ ఫామ్ జాతీయ గ్రామీణ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో ఉండే వివిధ రకాల వ్యవసాయ పనులకు అనర్హులు. అలాగే దళిత వర్గాలకు ఎస్సీ కార్పొరేషన్ పథకాలతో పాటు, ప్రైవేటు రంగ సంస్థలు కల్పించే వాహనాల కొనుగోలు లాంటి అనేక రకాల ప్రభుత్వ పథకాల కొరకు భూములకు హక్కులు లేకపోవడం వలన దళిత వెనకబడిన తరగతుల కుటుంబాలు దూరం అవుతున్నాయి. ప్రభుత్వాలకు కానీ ప్రభుత్వంలో పని చేసే నాయకులకు కానీ దళితుల వెనకబడిన వర్గాల భూ పరిస్థితులు తెలిసినప్పటికీ వారు దళితుల వెనకబడిన తరగతుల పట్టా భూముల సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదు. మరి ఇన్ని ప్రభుత్వ, ప్రైవేటు పథకాలకు దూరమైన దళితులు, వెనకబడిన తరగతులు ప్రజలు ఆర్థిక అభివృద్ధి ఎలా సాధిస్తారో ప్రభుత్వాలు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వం దళితుల, వెనకబడిన తరగతుల ప్రజల భూపట్టాల సమస్యను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో దళితుల వెనకబడిన తరగతుల వద్ద గల ఫారెసన్ట, ఇనాం, అసైన్డ్, రెవెన్యూ భూములకు హక్కు పత్రాలు కల్పిచాలని, ప్రభుత్వం వెనకబడిన తరగతుల, దళితుల సాగు భూములకు హక్కు పత్రాలు కల్పించకుంటే దళితుల ఆర్థిక స్వావలంబన కొరకు దళిత బంధు లాంటి ఎన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన దళితుల, వెనకబడిన తరగతుల ప్రజల ఆర్థిక అభివృద్ధిలో ఎలాంటి మార్పు ఉండకపోవచ్చు. ఈ రెండు వర్గాల ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉండే ప్రమాదమే ఉంది. కాబట్టి ప్రచారాలకు వచ్చే ఎమ్మెల్యే అభ్యర్థులను మండలంలోని దళిత, వెనకబడిన వర్గాల ప్రజలు భూ హక్కు పత్రాల సమస్యపై ప్రశ్నించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీంతో పాటు ప్రచారానికి వచ్చే నాయకులు దళిత వెనకబడిన వర్గాల భూ సమస్యపై ఎలాంటి హామీలు ఇస్తారో వేచి చూడాలి.

## డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా పండ్లు పంపిణీ

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టిన రోజుని ఘనంగా బీఎస్పి నాయకుల నిర్వహించారు. ఏటూరునాగారం బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఉన్న అనారోగ్యులకు పండ్ల పంపిణీ చేశారు. బీఎస్పీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ వర్మ, అసెంబ్లీ ఇన్చార్జ్ బిక్షపతి గౌడ్, అధ్యక్షతన ఏటూరునాగారం మండల అధ్యక్షుడు ఎంపెల్లి రాజు ఆధ్వర్యంలో మండల ఉపాధ్య క్షుడు ఎండి.పాషా, బెస్పీ నాయకులు కిషోర్ కుమార్, ఏటూరునాగారం మండల నాయకులు పడిదెల ప్రభు, బిపిఎష్ కన్వీనర్ నాయకులు దేపాక సాగర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.




## అద్దంను తలపించే విధంగా కాల్వపెల్లిలో పనులు

**-రోడ్ల వెంబడి చెత్తా చెదారం తొలగింపు, దోమల మందు పిచికారి**

**-కాల్వపెల్లిలో ముమ్మరంగా సాగుతున్న పారిశుద్ధ్య పనులు**



**మేడారం, ప్రభాతవార్త :**

ములుగు జిల్లాలోనే మారుమూల ప్రాంతమైన కాల్వపెల్లిలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు సాగుతున్నాయి. చాలా కాలంగా కాల్వపెల్లిలో నెలకొన్న సమస్యలను అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ పట్టించుకున్న దాఖలాలు లేకపోలేదు. దోమల బెడద, మురికి నీరు నిల్వ చేరడం దుర్వాసన వెదజల్లడం, చెత్తా చెదారం వంటి పనులతో ప్రజలు ఇబ్బందులు పడేది. ఈ మధ్య కాలంలో గ్రామపంచాయతీ అధికారులు కాల్వపెల్లిపై దృష్టి పెట్టారు. పంచాయతీ కార్యదర్శి రవి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కూలీలు 10 రోజుల కాలంగా పనులు చేపట్టారు. గ్రామంలోని వీధి రోడ్ల వెంబడి చెత్తాచెదారం తొలగింపు, ట్రాక్టర్‌లతో రోడ్లకు ఇరువైపుల గల పిచ్చిచెట్లను తొలగిస్తున్నారు. అంతేకాకుండా రోడ్ల కింద వైపు గల మట్టిని కూడా చదును చేస్తున్నారు. ఎంపీవో శ్రీధర్‌రావు ఈ పనులను పరిశీలిస్తున్నారు. గ్రామం బాగోగులను ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకుని చేపట్టిన పనుల నివేదికను ఎప్పటికప్పుడు మండల కేంద్రంలోకి ఎంపీడీవో, జిల్లా కలెక్టర్ దృష్టికి నివేదిక రూపంలో తీసుకెళ్తున్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని వార్డుల్లో గల రోడ్లు కళకళలాడుతున్నాయి. దీంతో ప్రలజు ఆరోగ్యంగా ఉంటారని తాము చేపట్టిన పనులే దోహదపడతాయని పంచాయతీ కార్యదర్శి, ఎంపీవో తెలిపారు. కాల్వపెల్లి గ్రామం ఒక అద్దం వలెనే మెరిసిపోయే విధంగా పనులు చేపట్టామని తెలిపారు.

## పదేండ్ల తెలంగాణ పాలనపై సదస్సు

**-తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర సమన్వయ కర్త సాయిని నరేందర్**



**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**

పదేండ్ల తెలంగాణ పాలనలో ఉపాధి, ఉద్యోగాలు, సమస్యలు, పరిష్కారాలు అనే అంశంపై ఈనెల 25న మధ్యాహ్నం ఏటూరునాగారంలో జరుగు సదస్సుకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర సమన్వయకర్త సాయిని నరేందర్ విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్, విశిష్ట అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల వేదిక చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణలు హాజరై సందేశాన్ని ఇస్తారని ఆయన తెలిపారు. యువత బలిదానాలతో, సబ్బండ వర్గాల ప్రజల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణలో ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పన జరగపోగా, రైతులను నిర్లక్ష్యం చేయడం వల్ల రైతుల బలిదానాలతో పాటు నిరుద్యోగుల బలిదానాలు కొనసాగుతున్నాయని, నిధులన్నీ నీళ్ళ పాలు చేసి నిరుద్యోగులను చెరపట్టిన పాలన తదితర ఎన్నో సమస్యలపై ప్రొఫెసర్లు, ఉద్యమకారుల సందేశాలు ఇచ్చి దిశా నిర్దేశం చేసే ఈ సదస్సుకు ఉద్యమకారులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, ప్రజలు తప్పక హాజరై విజయవంతం చేయవలెనని విజ్ఞప్తి చేశారు.

# యువత నిర్ధిష్ట లక్ష్యాలను ఎంచుకోవాలి

## సిబిఐ మాజీ డైరెక్టర్ జెడి

*గంగారం, నవంబర్ 23, ప్రభాతవార్త*

యువకుల విద్యార్థులు నిత్యం సోషల్ మీడియాలో గంటల తరబడి కాలయాపన చేయడం కన్నా పాఠశాల స్థాయి నుండే నిర్ధిష్ట లక్ష్యాలను ఎంచుకొని వాటి సాధనకై శ్రమించాలని సిబిఐ మాజీ డైరెక్టర్, జెడి ఫౌండేషన్ అధినేత జెడి లక్ష్మీనారాయణ కోరారు. మండలంలోని కోమట్లగూడెం గ్రామపంచాయతి కార్యాయలంలో ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఆయన ప్రారంబించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జెడీ మాట్లాడుతూ విద్యాలయం, గ్రంథాలయం, దేవాలయం మాత్రమే సమాజంలో ఆలయాలుగా గుర్తింపు పొందాయని, గ్రంథాలయంలో రోజుకొక రెండు గంటల పాటు పుస్తకాలను చదవడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు సాధ్యమన్నారు. స్వామి వివేకానంద, అంబేద్కర్, అబ్దుల్ కలాంల వంటి మహ నీయుల జీవితాలే ఇందుకు నిదర్శ



నమన్నారు. విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకే ఏదో ఒకరోజు అతిథిగా హాజరయ్యే స్థాయిని సంపాదించుకోవాలన్నారు. చిరిగిపోయిన చొక్కా తొడుక్కున్నా ఫరవాలేదు కాని ఒక మంచి పుస్తకం కొనుక్కోవాలి అన్న మహనీయుల మాటలను అనుసరించాలన్నారు. ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో పుస్తకాలు కొనే తాహతు లేనివారికి గ్రంథాలయాలు ఎంతో తోడ్పాటు నందిస్తాయన్నారు. విద్యావంతులు, మేధావులు తమ తీరిక సమయాన్ని వృధా చేసు కోకుండా గ్రంథాలయాల్లో పుస్తక పఠనం చేసి తమ విజ్ఞానానికి మరింత పదను పెట్టుకోవాలని కోరారు. ప్రతి రైతుకు సాగునీరు అందించి వ్యవసాయాన్ని ప్రోత్సహించిన రోజే దేశం బాగుపడుతుందన్నారు. తమ పిల్లల పుట్టినరోజు వేడుకల సందర్భంగా వారి తల్లి దండ్రులు గ్రంథాలయానికి పుస్త కాలు గిఫ్ట్‌గా ఇవ్వాలని కోరారు. చిన్న దైనా పెద్దదైనా ప్రతి పుస్తకం విలువైన దేన న్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి తనవంతు సహకారమందిస్తున్న సైప సురేష్‌ను లక్ష్మీనారాయణ అభి నందించారు. గ్రంథాలయాల ఏర్పాటుకే కాకుండా వ్యవసాయాభివృద్ధికి అవసం మైన సహకారాన్ని కూడా తమ సంస్థ ద్వారా అంది స్తామని అయన స్పష్టం చేసారు. ఈ కార్యక్ర మంలో ఫౌండేషన్ కన్వీనర్ కవితారెడ్డి, కోదండ రామాలయ చైర్మన్ సైప సురేష్, వైద్య కమిటీ చైర్మన్ ప్రతాపని శ్రీకాంత్, గ్రంథాలయ చైర్మన్ పల్లె సురేష్, సైప రాంచందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో పట్టుకున్న ప్రతి దానికి ఆధారాలు చూపాలి

మొదటి పేజి తరువాయి :

ఆదేశించారు. గురు వారం జిల్లాలో పర్యటించి ఎన్నికల నిర్వహణ తీరుపై అబ్జర్వర్లతో, ఎన్నికల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్నికల పోలింగ్ నిర్వహణ తీరును పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జనరల్ అబ్జర్వర్ ఇరా సింఘాల్, వ్యయ ఖర్చుల పరిశీలకులు బాబురాయ, ఎన్నికల పరిశీ లకులు ఆకాష్‌తోమార్ ల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక జిల్లా ఎస్పి డాక్టర్ సింగ్రామ్‌సింగ్ జి పాటిల్‌తో వివరించారు. జిల్లాలో రెండు పూర్తి నియోజకవర్గాలు ఉన్నా యని మూడు పాక్షిక నియోజకవర్గాలు ఉన్నా యన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్‌కు 495లొకేషన్‌లలో 773పోలింగ్ కేంద్రాలు ఉన్నాయ న్నారు. జిల్లాలోని తమ పరిధిలో ఉన్న నియోజకవర్గాలైన డోర్నకల్, మహబూ బాబాద్‌లో 539పోలింగ్ కేంద్రా లను ఏర్పాటు చేయడం జరి గింద న్నారు. 2018లో 4,12, 896 మంది ఓటర్లు ఉండగా ప్రస్తుతం 4,72,606 మంది ఓటర్లు నమో దయ్యా యన్నారు. పిడడ బ్ల్యూడి ఓటర్లుగా 12,691మంది



నమోదైనట్లు తెలి పారు. అందులో పోలింగ్ కేంద్రా లకు రాలేక ఓటుహక్కు వినియో గించు కోలేని వారిని 997మందిని గుర్తించి ఈనెల 23 నుండి 25లోపు హోం ఓటింగ్ నిర్వహిస్తు న్నామన్నారు. ఎన్నికల నిర్వహణలో అక్రమాలకు తావు ఇవ్వకుండా ఫ్లైయింగ్‌స్క్వాడ్ టీం స్టాటిస్టిక్ సర్వే లన్స్ టీంలను ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. సువిధ యాప్ ద్వారా ఆన్‌లైన్ ధర ఖాస్తులు అందించిన 348కి గాను 234 అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. 94 అనుమతులను తిరస్కరించడం జరిగిందన్నారు. ఈ సమీక్షాసమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఎన్నికల నోడల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి అబాకార్డు క్రియెట్ చేయాలి

*మహబూబాబాద్,నవంబర్23,ప్రభాతవార్త*

జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరికి అబాకార్డులు క్రియెట్ చేయాలని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి అంబరీష అన్నారు. గురువారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో సంబందిత డివైస్‌లను ఆయా ప్రాధమిక కేంద్రాల సూపర్ వైజర్‌లకు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాధమిక ఆరోగ్య కేంద్రా లలో, సబ్‌సెంటర్‌లలో ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పి సిబ్బంది వారి వారి సెంటర్లలో ప్రజలకు ఆయుష్మాన్‌భారత్ హెల్త్ అకౌంట్‌లు క్రియెట్



చేస్తున్నారన్నారు. ప్రస్తుతం ఆధార్ కార్డు లింక్ అయిన ఫోన్‌నెంబర్‌కు ఒచ్చిన ఓటిపి ద్వారా, డెమోగ్రఫీ ద్వారా చేయగా మిగిలిన వారందరికి ఆధార్‌కార్డులు అప్‌డేట్ చేయనందున, వారి పిల్లలకు, ఓటిపిలు రానివారికి వివిధ వ్యాదులతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి బయోమెట్రిక్ సిస్టమ్ ద్వారా అబాకార్డు క్రియెట్ చేయ వచ్చ న్నారు. ఎన్సిడి సూపర్‌వైజర్లు రోజు ఎన్ని క్రియెట్ చేస్తున్నారో రోజురోజు ఫాలో అప్ చేసి జిల్లాకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో పొగ్రాం ఆఫిసర్ డాక్టర్ నాగేశ్వర్ రావు, శ్రావణ్ కుమార్, కృష్ణార్జునరావు, కెవి రాజు, గీత, హెల్త్ ఎడ్యుకేటర్స్, డిపిఓ రుక్కుద్దిన్, డిడియం సౌమిత్, రాజ్‌కుమార్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# హెచ్ఐవి ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

*నెక్కొండ, నవంబర్ 23, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని డిసెంబర్ 1వ తేదిన ప్రపంచ్ ఎయిడ్స్ దినం పురస్కరించుకొని మోడల్ స్కూల్‌లో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి వారి సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అవుట్ రీచ్ వర్కర్ ఎస్.రేణుక పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్



గురించి వివరిస్తూ ఎలా వ్యాప్తి చెందుతుందో ఎలా వ్యాప్తి చెందింతో తెలియజేశారు. ప్రతి ఒక్కరు కూడా ఈ వ్యాది పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాది అంటూ వ్యాది కాదు అంటించుకునే వ్యాధి అని దీనిని అందరూ కూడా గమనించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిం చారు. టోల్ ఫ్రీ నెంబర్ 1097 ఫోన్ చేసి సలహాలు సూచనలు పొందవచ్చు. ప్రిన్స్‌పాల్ ప్రణయ్‌కుమార్, సిబ్బంది ఉదయశ్రీ, అమీనా, విజయ్ కుమార్, స్వామి, రమేష్, సంస్థ సిబ్బంది లక్ష్మి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

*కేసముద్రం, నవంబర్ 23, ప్రభాతవార్త*



హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ప్రోగ్రాం మేనేజర్ జెడ్ఎస్ శాంతరాజ్ కోరారు. కేసముద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ట్రైబల్ వెల్ఫేర్ బాలికల కళాశాలలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. హెచ్ఐవి వ్యాప్తి గురించి వివరించారు. ఎయిడ్స్ వ్యాధి అంటు వ్యాధి కాదని, నిర్లక్ష్యం కారణంగా కొని తెచ్చుకునే వ్యాధి అని అన్నారు. ఈ విషయాన్ని విద్యార్థులు గమనించాలని కోరారు. టోల్‌ఫ్రీ 1097 నంబర్‌కు కాల్ చేసి సలహాలు, సూచనలు పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ఎయిడ్స్ సింబల్ ఆకారంలో కూర్చొని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలికల కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న అవుట్ రిచ్ వర్కర్లు రమాదేవి, మురళి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫెసిలిటేషన్‌ను సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*



పట్టణంలోని నయీమ్‌నగర్‌లోని చైతన్య డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషనల్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ సీక్తాపట్నాయక్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఓటింగ్ సరళి గురించి సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి రెండు ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయగా పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రభుత్వ ఉద్యోగులు, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సవ్యంగా సాగే విధంగా అధికారులు కృషి చేయాలనాౖరు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లఉ కలెక్టర్ పలకరించారు. వారితో మాట్లాడి ఏవైనా సమస్యలు ఉన్నాయో అని అడిగి తెలుసుకున్నారు. అ్కడ ఉన్న ఏర్పాట్లను గురించి జిల్లా విద్యాశాఖ అధికారి డా.అబ్దుల్ హై, నోడల్ అధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ రిటైర్డ్ అధికారి దీపక్‌మిశ్రా మానుకోటకు రాక

*మహబూబాబాద్,నవంబర్23,ప్రభాతవార్త*



త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ రిటైర్డ్ అధికారి దీపక్‌మిశ్రా మహబూబాబాద్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ ఇరాసింఘాల్, పోలీస్ అబ్జర్వర్ ఆకాష్‌తోమర్, ఎలక్షన్ ఎక్స్‌పెండేచర్ అబ్జర్వర్ బాబురాయలతో కలసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక, ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జిపాటిల్‌లు పూలమొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో ఎన్నికల నిర్వహణ తీరును పరిశీలించారు.

# అభ్యర్థులు ఎన్నికల నియమావళిని తప్పకుండా పాటించాలి

**-పాలకుర్తి రిటర్నింగ్ అధికారి రోహిత్‌సింగ్**



*పాలకుర్తి, నవంబరు 23 ప్రభాతవార్త :*

పాలకుర్తి అసెంబ్లీ ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళిని తప్పకుండా పాటించాలని పాలకుర్తి ఎన్నికల అధికారి రోహిత్ సింగ్ అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రచార రథాలను తిప్పడంలో సమయపాలన పాటించాలని, సభలు, సమావేశాలు ఎన్నికల నియమావళికి లోబడి నిర్వహించాలని లేనియెడల ఎన్నికల ప్రవర్తనా నియమావళి కింద కేసులు నమోదు చేస్తామని అన్నారు. నియోజకవర్గంలోని 294పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ఈవీఎం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ సాంకేతిక ప్రక్రియను వేగవంతం చేశామని రోహిత్‌సింగ్ తెలిపారు. 36మంది సెక్టార్ అధికారుల పర్యావరణలో ఈవీఎంల సాంకేతిక ప్రక్రియ కొనసాగుతుందని, పోటీలో ఉన్న అభ్యర్థుల బ్యాలెట్ పేపర్ పొందుపరిచే ప్రక్రియ పూర్తయి నదని తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థుల సమక్షంలో నిర్వహించామని, అభ్యంతరాలు లేవన్నారు. అదేవిధంగా మాక్‌పోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈనెల 24, 25తేదీలో ఓపీఓ లో శిక్షణ కార్యక్రమం ఉంటుందని, 29వ తేదీ రాత్రి వరకు ఎన్నికల సామాగ్రిగి, ఈవీఎంలను పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. 30వ తేదీ ఉదయం 5.30గంటలకు పోలింగ్ కేంద్రాలలో మాక్ పోలింగ్ నిర్వహించి 7గంటల నుంచి పోలింగ్ ప్రక్రియ ప్రారంభ మవుతుందని తెలిపారు. ఓటింగ్ ముగిసిన తరువాత ఈవీఎంలను ఇంటర్మీడియట్ స్ట్రాంగ్ రూములలో భద్రపరిచి 1వ తేదీన జిల్లాకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ కొనసాగుతుందని తెలిపారు. వృద్ధులకు, వికలాంగులకు ఇంటి దగ్గరనే ఓటువేసే సదుపాయం కల్పించామని వారు ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వికలాంగులు, వృద్ధులు ఇంటి దగ్గరకు వచ్చిన పోలింగ్ సిబ్బంది వద్దనే ఓటుహక్కు వినియోగించుకోవాలని లేనియెడల ఓటు రద్దవుతుందని, వారు పోలింగ్ కేంద్రాలలో ఓటువేసే అవకాశం కోల్పోతారని తెలిపారు. ఈ సమావేశంలో మండల తహసీల్దార్ వెంకటేశం, సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర ఎన్నికల పోలీసు పరిశీలకులు రాజేష్ కుమార్

*పోచమ్మ మైదాన్, నవంబర్ 23, ప్రభాతవార్త*

సమస్యాత్మాక పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ ప్రశాంతంగా జరుగుటకు పటిష్ట చర్యలు



తీసుకోవాలని కేంద్ర ఎన్నికల పోలీసు పరిశీలకులు రాజేష్ కుమార్ అన్నారు గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలో గుర్తించబడిన సమస్యాత్మాక పోలింగ్ కేంద్రాలను పోలీసు పరిశీలకులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు ఏర్పాట్లను అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇంతెజార్ గంజ్ పోలీసు స్టేషన్ పరిధిలోని సికెఎం కళాశాల, ఎన్‌పిఆర్ నగర్ పాఠశాల, ఎల్‌బి నగర్‌లోని ఆల్‌నూరు పాఠశాల చార్‌బౌలిలోని ప్రభుత్వ పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాలను పోలీసు అబ్జర్వర్ పరిశీలించారు. పోలీసు పరిశీలకులు మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో గుర్తించిన 57 సమస్యాత్మాక పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అదనపు బలగాల మోహరింపుతో పాటు లైవ్‌వెబ్ కాస్టింగ్, సూక్ష్మ



పరిశీలకులు ఉండాలని పోలింగ్ సజావుగా జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు బోనాల కిషన్, ఇన్స్‌పెక్టర్ ముష్క శ్రీనివాస్, ఎస్‌ఐలతో పాటు పోలీసు పరిశీలకుల లైజన్ ఆఫీసర్ నిస్సార్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర పాలన కావాలంటే కేసీఆర్‌కే సుసాధ్యం

**-ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

*సంగెం, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో సుస్థిర పాలన కావాలంటే అది ఒక కేసీఆర్‌కే మాత్రమే సుసాధ్యమవుతందని ప్రస్తుత ఎమ్మెల్యే పరకాల నియోజకవర్గ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి రూడి ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సంగెం మండల పరిధిలోని గుంటూరు పల్లి, కాపులకనపర్తి, కాట్రేపల్లి, గవిచెర్ల, తీగరాజుపల్లి, రాంచంద్రపురం, గ్రామాల్లో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహిస్తున్న ధర్మారెడ్డికి దారి పొడువున మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మలు చేతబూని, కోలాట నృత్యాలతో, నుదుటికి విజయం సింధూరం దిద్దుతూ మంగళహారతులతో స్వాగతం పలుకుతూ జై చల్లా అంటూ నినాదాలతో వీధులు దద్దరిల్లేలా ప్రచార హోరు సాగించారు. ఆయా గ్రామాల ప్రధాన కూడళ్లో ఏర్పాటు చేసిన రోడ్ షో కార్యక్రమంలో చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం రాకముందు ఉమ్మడి రాష్ట్రంలో ఆనాడు కాంగ్రెస్ పాలనలో రైతులు ఎంత అరిగోసపడ్డారో ఆ సంఘటనలు రైతన్న కళ్లలో నేటికి కనిపిస్తుంటాయని రేయింబవళ్ళు కరెంట్ కష్టాలు



అనుభ వించారని అనాటి అనుభవాలను ఎ ఒక్క రైతన్న చెప్పండని అక్కడ ఉన్నా రైతులను అడిగారు. ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నాక కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి చూపించిన కేసీఆర్ దేశంలోనే తెలంగాణను అభివృద్ధి సాధనలో అగ్రగామిగా నిలపాలని అన్నారు. రాష్ట్రంలో హరిజన గిరిజన సంక్షేమ అభ్యున్నతే ధ్యేయంగా కేసిఆర్ వారి కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తూ వేల కోట్ల నిధులు వెంచిస్తు న్నారని మారుమూల తండాలకు సైతం రోడ్లు, మిషన్ భగీరథ త్రాగు నీరు అందిస్తున్నారని, తండాలు పురోభివృద్ధి చెందాలనే ధ్యేయంతో తండాలను గ్రామ పంచాయతీలగా చేసి వాటికి ప్రత్యేక నిధులు అందిసు _న్నారని తెలిపారు. పరకాల నియోజక వర్గానికి రెండు పర్యా యాలగా ఎమ్మెల్యేగా నన్ను ఎన్నుకున్నారని ఆనాటి ఎమ్మెల్యేలు చేసిన అభివృద్ధి ఎలా ఉండేనో ఈనాడు నేను చేసిన అభివృద్ధి పనులు ఎలా ఉన్నాయనో నియోజవకర్గ ప్రజలు మీ అంతర్మాత ప్రకారంగా బేరిజు వేసుకోవాలని నేను చేసిన పనులు మీ కళ్ల ఎదుటనే సుస్పష్టంగా కనిపిస్తున్నాయి. బీఆర్ ఎస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో ప్రవే శపెట్టిన హామీలను ఓటర్స్‌కు వివరిస్తూ నన్ను మరోసారి గెలిపించాలని వేడుకుంటూ నాపై అక్కచెల్లెలు చూపూతున్న ఆదరణను నేను నా జన్మత్వ: మరిచిపోలేనని మీకు



ఎల్లప్పుడు రుణ పడి ఉంటానాని తన కళ్ళలలో సుడులు తిరుగుతున్న కన్నీరును నెమరు కుంటూ నన్ను మళ్లి గెలిపించి మీ పరకాల నియోజ కవర్గ అభివృద్ధి ప్రధాతగా నిలువు కోవాలని ఆయన ఓటర్స్‌ను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటి చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, మండల ఎంపీపీ కందకట్ల కళావతి, జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, మండల రైతు కన్వీనర్ కే.నారహరి, వరంగల్ జిల్లా ఎంటిసిల ఫోరం ప్రధాన కార్యదర్శి రంగరాజు నర్సింస్వామి, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పి.సాగర్ రెడ్డి, మండల సర్పంచుల అధ్యక్షులు గుండెటి బాబు, సర్పంచులు కర్జగుత్త రామగోపాల్, కాపులకనపర్తి సర్పంచ్ గోపాల్ రావు, దోనికనల రమశ్రీనివాస్, గుగూలోత్ మంగ్యనాయక్, జయశ్రీ దీలిప్ రావు, కిషోర్ యాదవ్, మాజీ ఎంపీపీలు చోల్లెటి వీరాచారి, దోనికన మల్లయ్య, జిల్లా నాయకులు కత్తెరశాల దామోదర్, తీగరాజ్‌పల్లి గ్రామా పార్టీ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్, నాయకులు రంగరాజ్ శ్యాంసుందర్, ఇటికాల లక్ష్మణ్ రావు, కే.గోపాల్, బి.రవీందర్, బి.బక్క య్య, మండల నాయకులు పురుషోత్తం రెడ్డి, సోషల్ మీడియా నాయకులు సోల ప్రమోద్, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పం చులు, ఎంపీటిసిలు, నాయకులు పాల్గొన్నారు.




# ఎర్రబెల్లి గెలుపుకు బిల్లా సుధీర్ రెడ్డి విస్తృత ప్రచారం

*రాయపర్తి, నవంబర్ 23, ప్రభాతవార్త*



బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి గురువారం మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్, రైతు బంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపీటీసీ ఐత రాంచందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, ప్రదాన కార్యదర్శి చందు రాము యాదవ్, మండల నాయకులు ఎండి నయీం, రామారావు, ఎండి ఉస్మాన్, పోగులకొండ వేణు, ఐత యాకయ్య, చందు మల్లేష్, ఐత కుమార్, పిరని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సామూహిక కుంకుమ పూజలు

*పరకాల, నవంబర్ 23, ప్రభాతవార్త*



పరకాల పట్టణంలోని సుప్రసిద్ద శైవ క్షేత్రంగా విరాజిల్లు తున్న శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసోత్స వాలను పురస్కరించుకొని ఆలయ చైర్మన్ గందె వెంక టేశ్వర్లు ఆధ్వర్యంలో ఏకాదశి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కోమాళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ ఉత్సవ అనుజ్ఞ విగ్నేశ్వర పూజ స్వామివారి దర్శనం అనంతరం భక్తులకి తీర్థ ప్రసాద వితరణలో ఆలయంలో కార్తీకమాస మహా అన్నదాన కార్యక్రమాన్ని నూక కావ్య విజయ్ దంపతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు కోమ్మలపల్లి నాగభూషణ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలేట్‌ను వినియోగించుకున్న వృద్దులు

*ఇనుగుర్తి, నవంబర్ 23, ప్రభాతవార్త*



మండలంలోని వివిద గ్రామాల్లోని 80సంవత్సరాలు పైబడిన 44మంది వికలాంగులు, 23మంది వృద్దులు మొత్తం 67మంది పోస్టల్ బ్యాలేట్ ఓటు హక్కును వినిమోగించుకున్నట్లు తహశీల్దార్ తోట సూర్య నారాయణ తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల వివిద గ్రామ పంచాయతీల కార్య దర్శులు బిఎల్‌ఓలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీసెల్ మండల పార్టీ అధ్యక్షులుగా మహేష్

*ఇనుగుర్తి, నవంబర్ 23, ప్రభాతవార్త*

మండలంలోని చిన్నముప్పారం గ్రామశాఖ అధ్యక్షులుగా దర్శనం వెంకన్నను నియమించినట్లు కాంగ్రేస్ పార్టీ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తన నియామకానికి సహకరించిన మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సలీం, వర్కింగ్ అధ్యక్షులు పిట్టల నరేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి శివాజీ, కామినేని సురేష్, యాకాంబ్రంలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సవాల్‌కు జవాబు రావాల్సిందే ... కెసిఆర్‌ను నిలదీసిన మక్కాన్‌సింగ్ ?

ఆర్ఎఫ్‌సిఎల్ జాబ్స్ మాఫియాపై విచారణ జరిపించి దోషులను ఎందుకు శిక్షించలేదు ? నిరుద్యోగులు మోసపోయి ఆత్మహత్యలకు పాల్పడితే మనం ఎందుకు ? రామగుండంను బొందలగడ్డగా ఎందుకు చేశావు ? కాంట్రాక్టు కార్మికులను ఎందుకు పర్మినెంట్ చేయడం లేదు ? ప్రభుత్వ పథకాలు బంధువులకు ఇస్తుంటే ప్రభుత్వం ఏమి చేస్తుంది ? సింగరేణి కార్మికులు తాగడానికి మిషన్ భగీరథ నీరు ఎందుకు ఇవ్వలేదు ? రామగుండంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు ఎందుకు నిర్మించలేదు ? రామగుండంలో ఒక్కరికి కూడా మూడెకరాల స్థలం ఎందుకు ఇవ్వలేదు ? బాధ్యత గల ఒక ప్రజాప్రతినిధి ఇంకొక నియోజక వర్గంను ఎందుకు దత్తత తీసుకుంటారు ? సిరిసిల్ల, సిద్ధిపేట గజ్వేల్‌కు సిఎస్ఆర్ నిధులు ఎందుకు తరలిస్తున్నారు ? అన్న అనేక ప్రశ్నల వర్షం కురిపించారు కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్. రామగుండం ప్రజల పక్షాన ఒక కాంగ్రెస్ పార్టీ నాయకునిగా ఆవేదనతో అడుగుతున్న ప్రశ్నలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నైతిక బాధ్యత వహించి సరైన సమాధానాలు చెప్పాలని ఆయన ప్రదానంగా డిమాండ్ చేశారు.

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గం బిఆర్ఎస్ పరిపాలనలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని రామగుండం కాం గ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసి ఆర్‌ను బహిరంగంగా ప్రశ్నించారు. ఈ సంద ర్భంగా ఆయన గోదావరి ఖనిలోని ఒక ప్రైవేట్ హాల్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రామగుండం నియోజక వర్గంలోని గోదావరిఖని పట్టణానికి ఎన్నికల ప్రచారానికి వస్తున్న కెసిఆర్‌ను ప్రజలు పడుతున్న ఇబ్బందులు మీకు తెలియంవచ్చాలనే సదుద్దేశ్యంతోనే ఈ ప్రశ్నలు మీ దృష్టికి తీసుకొస్తున్నానని, ప్రతి నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పి తీరాలని ఆయన సిఎం కెసిఆర్‌ను అడిగారు.



బహిరంగంగా రామగుండంలో తలెత్తిన వంద ప్రశ్నలలో కొన్ని ప్రధానమైనవి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గోదావరిఖని పట్టణానికి వస్తున్న సందర్భంగా ఆయన దృష్టికి తీసుకు వస్తున్నానని, తన ప్రశ్నలకు సమాధానాలు చెప్పి తీరాలని మక్కాన్‌సింగ్ డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలోని ఖనిజ సంపదపై వస్తున్న వందల కోట్ల రూపాయల నిధులు ఒక ముఖ్యమంత్రిగా మీరు ఈ నియోజక వర్గంలో సంక్షేమం కోసం ఖర్చు చేయాల్సిన నిధులు ఇతర ప్రాంతాలకు ఎందుకు తరలిస్తున్నారో వివరంగా తెలియజేయాలని ఆయన కోరారు. ఇక్కడ పర్యావరణాన్ని విధ్వంసం చేసిన కారణంగా అందుకు పర్యావరణ సమతుల్యత కోసం ప్రభుత్వం వెచ్చించిన నిధులు మీరు ఈ ప్రాంతంలో చేయాల్సిన నిధులు ఇతర ప్రాంతాల అభివృద్ధి కోసం వినియోగించడానికి ఆ నిధులు వినియోగించడం ఏ మేరకు న్యాయమో ఒక సారి ప్రజలకు తెలియజేయాలని మక్కాన్‌సింగ్ కోరారు. అలాగే రామగుండం నియోజక వర్గం ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నిర్మాణం చేయగా, కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎల్లంపల్లి కేంద్రంగా నిర్మించిన ఎత్తిపోతల పథకం కోసం నిర్మాణం చేసిన 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న తోటపల్లి, మల్లన్న సాగర్, నల్ల పోచమ్మ ప్రాజెక్ట్ తదితర ప్రాజెక్ట్‌ల ద్వారా ఇక్కడి నుంచి తాగునీరు, సాగునీటి అవసరాల కోసం ఇక్కడి నీరు తరలించడం బాగానే ఉంది కానీ మా రామగుండంలోని కార్మికులకు కనీసం త్రాగడానికి నీరు ఇవ్వరు, ఇక కనీసం ఒక ఎకరాకు కూడా సాగునీరును ఇవ్వకపోవడం ఏమిటని ఆయన సిఎంను ప్రశ్నించారు. అనేక సమస్యలతో ఈప్రశావళిని రూపొందించిన మక్కాన్‌సింగ్ తన సవాల్‌కు జవాబు కావాలని ప్రదానంగా కోరుతున్నారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, పెద్దెల్లి ప్రకాష్ తేజశ్విని, పాతపల్లి రవి, తిప్పారపు శ్రీనివాస్, బెంద్రం రాజిరెడ్డి, పి.చంద్రయ్య, చుక్కల శ్రీనివాస్, బొంతల లచ్చన్న తదితరులున్నారు.

# దోపిడీ పాలన కొనసాగిస్తున్న బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి

- రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



దోపిడీ పాలన కొనసాగిస్తున్న బిఆర్ఎస్‌కు

బుద్ధి చెప్పాలని రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. యైటింక్లయిన్‌కాలనీలో బుధవారం రాత్రి సిపిఐ, ఎఐటియుసి జనరల్ బాడీ సమావేశంలో మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధం 'బాబుతో కలిసి రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మాయ మాటలతో ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే సమ యం ఆసన్నమైందని అ న్నారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, ఈ సారి ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కెసిఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని అన్నారు. రామగుండం నియోజక వర్గ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, కార్పొరేటర్ బి.శంకర్ నాయక్, పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, డివిజన్ల అధ్యక్షులు కిసాన్ నాయక్, గడ్డం తిరుపతి, అనుము రాములు, చక్రపాణి, మార్క రాజు, తిరుపతి రెడ్డి, రమేష్ రెడ్డి, హరిహరన్, అరుణ్, నరేష్, అఫ్జర్, శ్రీనివాస్, కుమార్, సంపత్, రమేష్, సునీత, భారతి, స్వర్ణలత, కళావతి, స్వరూప తదితరులున్నారు.

# సిఎం కెసిఆర్ సభ ఏర్పాట్లు పరిశీలించిన రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని స్థానిక జవహర్ లాల్ నెహ్రు స్టేడియంలో శుక్రవారం జరుగనున్న సిఎం కెసిఆర్ భరోసా ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాల, సబ్ రిజిస్టర్, సీనియర్ సివిల్ కోర్టు భవన కార్యాలయాలతోపాటు రామగుండం అభివృద్ధికి ఎంతగానో సహకరించిన అభివృద్ధి ప్రదాత సిఎం కెసిఆర్ అని, రామగుండం ప్రజలు అఖండ స్వాగతం పలకాలని ఆయన కోరారు. ఈ భారీ బహిరంగ సభకు రామగుండం ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్‌లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టనున్న సిఎం కెసిఆర్‌కు రాబోయే ఎన్నికల్లో మద్ధతుగా నిలిచి, కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. ఆయన వెంట నగర రామగుండం ఎన్నికల ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, నాయకులు కౌశిక హరి, మేయర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు తదితరులున్నారు.



# నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ అన్నారు. గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుందిళ్ల గ్రామంలో గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ పోలీస్ సిబ్బందితో కలిసి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగంపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు రాజ్యాం కల్పించిన హక్కని, ఎలాంటి ప్రలోభాలు, ఒత్తిడికి గురి కాకుండా స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎన్నికల్లో ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని ప్రజలు కూడా సహకరించాలని, ఎన్నికల వేళ గొడవలకు పాల్పడిన, విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించిన, పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

యైటింక్లయిన్‌కాలనీ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మేడి సదానందం ఆధ్వర్యంలో యైటింక్లయిన్‌కాలనీ టెంట్ హౌస్ యూనియన్ అధ్యక్షులు వెలిసోజు రమణా చారి అధ్యక్షతన యైటింక్లయినన్ కాలనీ టెంట్ హౌస్ యూనియన్ నాయకులు పెద్ద ఎత్తున బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యే నారదాసు లక్ష్మణ్ రావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా బిజెపి సీనియర్ నాయకురాలు తిప్పరవేని స్వరూప, సదానందం కూడా బిఆర్ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఆడేపు శ్రీనివాస్, నేతుల రాజయ్య, ఎండి.జియావుద్దీన్, బుస్స నగేష్, బోర్లకుంట సాగర్, మల్లేష్, వంశీ, లింగమూర్తి, శ్రీనివాస్, కనకయ్య, శేఖర్, శ్రీనివాస్, నరేష్, జగన్, మహేష్, మురళీకృష్ణ, సతీష్, అనిల్, చందు ఉన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ బిసి సెల్ ముఖ్య అధికార ప్రతినిధి జిట్టవేన ప్రశాంత్, కుమార్, శంకర్ తదితరులున్నారు.

# నా ఒక్కగానొక్క కొడుకును 30 వరకు మీ చేతిలో పెడుతున్న..

**- మూడోవ తేది నుండి నియోజకవర్గ భారాన్ని ప్రణవ్ చేతిలో పెడుతా.. ప్రణవ్ తల్లి పద్మశ్రీ**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



నాకు ఉన్న ఒక్కగానొక్క కొడుకును క్రమశిక్షణతో చదివించాను.. అమెరికాకు వెళ్లి ఏంఎస్ చేసాడు. హైద్రాబాద్‌కు తిరిగివచ్చాడు. అమెరికాలో కన్న, హైద్రాబాద్‌లో కన్న సింగాపూర్, హుజురాబాద్‌లోనే ప్రజల్లో మనవత విలువలు.. సొదరభావం అన్ని కలగలి స్తున్నాయని, హుజురాబాద్‌లోనే ఉండాలని పిస్తుందని మా కుటుంబంలో మా అందరికి నచ్చజెప్పి మీ అందరికి సేవ చేయదానికి నా కొడుకు వచ్చాడు. నాకు గర్వంగా ఉంది. నా బిడ్డకు రాజకీయాలు అంతగా తెలియవు.. కుట్రలు, కుతంత్రాలు అంతకన్న తెలియవు.. నా కొడుకును మీ సేవకు అప్పగిస్తున్న మీరు చంపుకుంటారో.. సాదుకుంటారో.. మీకే వదిలేస్తున్న.. అంటూ జమ్మికుంట విజయభేరి సభకు ఆశేశంగా తరలివచ్చిన ప్రజలతో ఒడితల ప్రణవ్‌బాబు తల్లి పద్మశ్రీ విజ్ఞప్తి చేయడం అందరిని ఆకట్టుకున్నది. సింగాపూర్ రాజేశ్వ ర్‌రావు మనమడిగా.. ఆయన వారసుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించాడు. మా కుటుంబం 60 సంవత్సరాలుగా ఉన్న మచ్చలేని కుటుంబం మాది నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే మాకు ముఖ్యం. నిన్నటి వరకు గ్రామాలలో ఇంటింటికి మాత్రమే ప్రచారం చేసా... జీవితంలో మొట్ట మొదటిసారిగా ఇంత పెద్ద సభలో మీ అందరి ముందు మాట్లాడడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నియోజకవర్గ ఓటర్లందరు ఒక్కసారి మీ బిడ్డగా ఓటు వేసి ఆశీర్వదించండి.. నా బిడ్డను నియోజకవర్గ ప్రజల సేవకే.. వదిలిపెడుతానని ఆ తల్లి ఓటర్లను వేడుకుంది. హుజురాబాద్‌లో మార్పు రావాలి.. ఇంత కాలం ఇక్కడ నాయకులు, వారి కుటుంబాలే బాగుపడ్డాయి. డిసెంబర్ 3వ తేది నుండి ఇక్కడ ప్రజలు గెలవాలి.. మీ అందరి కుటుంబాలు బాగుపడాలని ప్రణవ్‌బాబు తల్లి పద్మశ్రీ ఓటర్లను విజ్ఞప్తి చేసారు. పద్మశ్రీ తన కొడుకును గెలిపించమని ప్రాధేయపడ్డ తీరు మహిళ ఓటర్లను ఎంతగానో ఆకర్షించింది.

# నిరుద్యోగ సమస్య తెలంగాణ రాష్ట్రాన్ని పట్టి పీడిస్తుంది

**- ఆచార్య కొదండరాం**

జమ్మికుంట, ప్రభాత వార్త:

నిరుద్యోగ సమస్య తెలంగాణ రాష్ట్రాన్ని పట్టి పీడిస్తుందని ఆచార్య కొదండరాం అన్నారు. గురువారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వినాయక గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో 10 ఏండ్ల బిఆర్ఎస్ పాలన నిరుద్యోగ, సంక్షోభం అనే అంశంపై ప్రొఫెసర్ ఆచార్య కొదండరాం మాట్లాడుతూ యువతకు ఉద్యోగం అనేది సామాజిక మార్పుకు చోదక శక్తి లాంటిదని అన్నారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు స్థానికులకే దక్కాలని, ఉద్యోగ కల్పనను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, నేడు తెలంగాణలో ఉద్యోగాలు రాక నిరుద్యోగులు, విద్యార్థులు తల్లిదండ్రుల కూలీ జీతాల మీద బ్రతుకు దెరువు ఉంటుందన్నారు. తల్లిదండ్రులు డబ్బులు పంపక పోతే ఉద్యోగాలు రాక వారి బాధలు చెప్పుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసారి యువత ఈ ఎన్నికల్లో క్రియాశీలకంగా పనిచేసి కేసీఆర్ ను గద్దె దింపాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉద్యోగ కల్పనతో పాటు నిరుద్యోగ భృతి ఇస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడంతో తెలంగాణ జన సమితి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి అరికెళ్ల స్రవంతి, జిల్లా అధ్యక్షులు ముక్కెర రాజు, అడ్వకేట్ కొత్తూరు రమేష్, అడ్వకేట్ శ్రీనివాస్ లతో పాటు అభిమానులు, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యేకు మద్దతుగా పలు గ్రామాల్లో ముమ్మర ప్రచారం



వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి కుటుంబ సభ్యులు, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత, గ్రామ సర్పంచ్ నీలకుమార్ ల నేతృత్వంలో మండలంలోని దేశాయిపల్లిలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో కాగా మామిడాలపల్లి, హిమ్మత్ నగర్, ఎలబాక తదితర గ్రామాల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కౌశిక్ రెడ్డికి మద్దతుగా గురువారం ఇంటింటా ముమ్మర ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండ సుజాత కిషన్ రెడ్డి, ఎంపిటిసి మూల రజిత పుల్లారెడ్డి, ఉప సర్పంచ్ లు సత్యనారాయణ రెడ్డి, నల్ల తిరుపతి రెడ్డితో పాటు ఆయా గ్రామాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మడిపల్లిలో కౌశిక్ రెడ్డికి మద్దతుగా భారీ బైక్ ర్యాలీ..



జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామం, శాంతినగర్ కాలనీలో గ్రామ సర్పంచ్ మూగల పరుశరాములు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డికి మద్దతుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా ఇంటింటికి తిరుగుతూ పాడి కౌశిక్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణ, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బండి కుమారస్వామి, బిఆర్ఎస్ నాయకులు బండి నాగరాజు, బెంబూరి సురేష్, గంగారపు ప్రదీప్, వద్లూరి అనిల్, ఎండి రహమాన్, ఎండి. ఫారూక్, పంజాల ప్రవీణ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాసవిమాత ఆలయంలో ఘనంగా ఏకాదశి వ్రతం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని వాసవి మాత ఆలయంలో గురువారం సాయంత్రం గురువారం ఏకాదశి వ్రత కార్యక్రమాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. సుమారు 100కుపైగా మహిళా భక్తులు ఏకాదశి వ్రత పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒక్కొక్కరికి ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసిన వేదికపై నవగ్రహాలు స్థాపన చేసి కలశ, గణపతిపూజ అనంతరం వ్రత కథను వినిపించారు. ఆలయప్రధాన అర్చకులు సిరిసిల్ల భాస్కర్ శర్మతో పాటు సిరిసిల్ల, రామశర్మ, శ్రీధర్, రమణ తదితరులు వైదిక క్రతువులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు ఆశీర్వచనం చేశారు. ఇదిలా ఉండగా శుక్రవారం ఉదయం, ఉద్వాపన కార్యక్రమం, అన్న ప్రసాద వితరణ జరుగునని నిర్వాహకులు తెలిపారు.

# కౌశిక్ రెడ్డికి మద్దతుగా ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నాయకులు..

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 6,7,8వ వార్డు మారుతి నగర్ కాలనీలో, 20వ వార్డులలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్, 7వ వార్డు కౌన్సిలర్ పొనగంటి సారంగం, 20వ వార్డు కౌన్సిలర్ దేశిని రాధా సదానందం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కౌశిక్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పృథ్వీరాజ్



చిగురుమామిడి, ప్రభాతవార్త

జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య, ఉమ్మడి జిల్లా కన్వీనర్ శ్రీరాముల రమేష్ ల ఆదేశాల మేరకు సామాజిక ఉద్యమకారులు చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన విలాసాగరం పృథ్వీరాజ్‌ను మానవ హక్కుల కమిటీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు జాతీయ మానవ హక్కుల కమిటీ ఎన్‌హెచ్ఆర్‌సీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాసం సుధాకర్ ప్రకటించారు. వీరు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏర్పడిన జాతీయ మానవ హక్కుల కమిటీ విధి విధానాలను జిల్లా వ్యాప్తంగా తీసుకెళ్ళాలని జిల్లా అధ్యక్షులు మాసం సుధాకర్ సూచించారు. తనపై నమ్మకం ఉంచి, పదవి రావడానికి కృషి చేసిన రాష్ట్ర జిల్లా నాయకులకు పృథ్వీరాజ్ కృతజ్ఞతలు తెలిపాడు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## నేడు భూపాలపల్లిలో సీఎం కేసీఆర్ సభ

### పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపు

భూపాలపల్లి, నవంబర్23, ప్రభాతవార్త
జయశంకర్ భూపాలపల్లి పట్టణంలో శుక్రవారం నిర్వహించే సభకు తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ హాజరు కానున్నట్లు భూపాలపల్లి ఎంఎల్ఎ, బిఆర్ఎస్ నియోజక వర్గ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి వెల్లడించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని భాస్కర్‌గడ్డ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను పరిశీలన చేసిన అనంతరం, కేటికే 5వ గని సమీపంలో ఏర్పాటు చేసిన స్థలంలో సీఎం కేసీఆర్ ప్రసంగించనున్నందున బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఇదిలా ఉండగా గురువారం సీఎం కేసీఆర్ హాజరయ్యే సభ పాంగణంను ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, ఎంఎల్సి బస్వరాజు సారయ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్‌తో పాటు ఇతర నాయకులు పరిశీలించారు.

## పట్టణంలో బిఆర్ఎస్ రోడ్ షో



భూపాలపల్లి, నవంబర్23, ప్రభాతవార్త
భూపాలపల్లి పట్టణంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి రోడ్ షో నిర్వహించారు. పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయం నుండి హనుమాన్ దేవాలయం వరకు రోడ్ షో నిర్వహించారు. అంతేకాకుండా పలు వార్డులలో గురువారం గండ్ర వెంకటరమణారెడ్డి ఇంటింటికి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు మరో సారి ప్రజలకు అందాలంటే మూడవ సారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు సంతోషంగా ఉన్నారని, మరో సారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు.

సీఎం కేసీఆర్ సహకారంతో భూపాలపల్లి పట్టణంతో పాటు నియోజక వర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటం జరిగిందని, వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తే పట్టణ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేసి గణనీయమైన అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, ఎంఎల్సి బస్వరాజు సారయ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్‌తో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 27న కార్తీక పౌర్ణమి మహోత్సవం

భూపాలపల్లి, నవంబర్23, ప్రభాతవార్త
కార్తీక పౌర్ణమి పర్వదినంను పురస్కరించుకొని పట్టణంలోని శ్రీశ్రీశ్రీ చతుర్భుజ అయ్యప్పస్వామి ఆలయంలో ఈనెల 27న సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించటం జరుగుతుందని ఆయల కమిటీ చైర్మన్ సురభి రమేష్ తెలిపారు. ఆలయ ప్రాంగణంలో తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఉచితంగా నిర్వహించటం జరుగుతున్నందున భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. అదే విధంగా ఈనెల 27 నుండి జనవరి 7 వరకు అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులకు 41 రోజుల పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని వెల్లడించారు.

## హెచ్ఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్‌గా సుదర్శన్‌గౌడ్



భూపాలపల్లి, నవంబర్23, ప్రభాతవార్త
సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్‌గా బత్తిని సుదర్శన్‌గౌడ్‌ను ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ నియమించారు. గురువారం భూపాలపల్లి పట్టణంలో హెచ్ఎంఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించగా హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భూపాలపల్లి బ్రాంచీ కమిటీని ఏకగ్రీవంగా నియమించారు. భూపాలపల్లి ఏరియాలో కార్మికులతో సత్సంబంధాలు కలిగి, కార్మిక సమస్యల విషయంలో పోరాట, ఆందోళన కార్యక్రమంలో గతంలో పనిచేసిన పలు సంఘాల్లో కీలక పాత్ర పోషించారు. కాగా హెచ్ఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా బత్తిని సుదర్శన్‌గౌడ్‌ను నియమించటం జరిగింది. కార్యదర్శిగా జూపల్లి మల్లేష్, జాయింట్ సెక్రటరీగా పి నరసయ్య, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా అనిల్‌రెడ్డి, ఎండి అలీతాసిల్దార్, ఎన్ అనిల్, ఫిట్ సెక్రటరీగా ఎం సతీష్ (కేటికే ఓసీపీ 02), పి చంద్రశేఖర్ (కేటికే 5), శ్రావన్‌కుమార్ (కేటికే 6), ఎస్ సాగర్ (ఏరియా ఆసుపత్రి), నేరేళ్ల శ్రీనివాస్ (ఏరియా వర్క్‌షాపు)లను నియమించారు. భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్‌గా నియమించుటకు సహకరించిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. భూపాలపల్లి ఏరియాలో సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించటం కోసం పోరాట, ఆందోళన కార్యక్రమంను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు.

## బీరప్ప ఆలయ నిర్మాణానికి భూమిపూజ

చంద్రుగొండ, నవంబర్ 23 - ప్రభాతవార్త:
మండలంలోని దామరచర్ల గ్రామంలోని కురుమ సంఘం ఆధ్వర్యంలో వారి ఆరాధ్య దైవం బీరప్ప ఆలయం నిర్మాణానికి గురువారం ఆ సంఘం మండల అధ్యక్షుడు సంగెండి రాఘవులు, కురుమలు ఆచారంగా రాజుగా పిలువబడే జేగురు మహేష్, ప్రధాని జేగురు ముత్తయ్య ఆధ్వర్యంలో వేద పండితుల విప్పర్ల కృష్ణమూర్తి భాస్కరశర్మ వేణులతో భూమిపూజ చేపట్టారు. ఈ పూజా కార్యక్రమానికి గ్రామంలోని పురుషులు, మహిళలు కుటుంబ సమేతంగా ఉదయాన్నే భక్తి శ్రద్ధలతో ఆలయ నిర్మాణ పూజ కోసం అక్కడికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం మండల అధ్యక్షుడు, పెద్దలు మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా మా ఆరాధ్య దైవం అయిన బీరప్ప గుడి నిర్మాణం కోసం గ్రామంలో పలు మార్లు పెద్దలతో చర్చించి గురువారం భూమిపూజతో పాటు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణం కోసం కురుమ కులానికి చెందిన 280 ఇండ్లు ఉండగా ప్రతీ ఇంటికి రూ.5 వేలు చొప్పున విరాళాలు సేకరించి సుమారు రూ.20 లక్షలకు పైగా వ్యయంతో గుడిని నిర్మించబోతున్నట్లు తెలిపారు. ఈ ఆలయ నిర్మాణానికి దాతలు ఎవరైనా విరాళాలు ఇచ్చే వారు ఉంటే కమిటీ వారిని సంప్రదించి ఆలయ నిర్మాణానికి విరాళాలు అందించి స్వామి ఆశీసునసలు పొందాలని కోరారు. కురుమ సంఘం కోరిన విధంగా మనమందరం బీరప్ప గుడి నిర్మాణానికి విరాళాలు అందజేసి స్వామి ఆశీస్సులు పొందుదాం.



## మున్నూరుకాపు వనమహోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ



లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 23 - ప్రభాతవార్త:
ఈ నెల 26వ తేదీన ఆదివారం నాడు మున్నూరుకాపు కార్తీక వన మహోత్సవం కొత్తగూడెంలో జరగనుంది. కొత్తగూడెం నుంచి పాల్వంచ వెళ్లే దారిలోని మామిడితోటలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు ఈ మహోత్సవం జరుగుతుంది. వన భోజన సమారాధనకు ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, విశిష్ట అతిథిగా డాక్టర్ గడల శ్రీనివాసరావు, అతిథులుగా మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య, అపెక్స్ కమిటీ కన్వీనర్ సర్దార్ పుట్టం పురుషోత్తంలు హాజరవుతారు. ఇందుకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను ఎంపీ రవిచంద్ర గురువారం సాయంత్రం సంఘం ప్రముఖులు ఎడవల్లి కృష్ణ, కాపా హనుమంతరావు, ఎల్.గోపాలకృష్ణయ్య, సత్యనారాయణ, ఆది కోటేశ్వరరావు, బండ్ల నకుల్ తదితరులతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ఏర్పాట్లలో నిమగ్నమైన సిబ్బందికి పలు సూచనలు చేశారు. సలహాలు ఇచ్చారు.

## లావాదేవీలకు విధిగా బ్యాంకు స్టేట్‌మెంట్ తీసుకోవాలి

### ఎస్‌బీఐ మేనేజర్ రాజేంద్రనాయక్

ములకలపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త:
ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో బ్యాంకులో రూ.50వేల కంటే ఎక్కువ నగదు డ్రా చేసుకునే వారు తప్పకుండా బ్యాంకు స్టేట్‌మెంట్ తీసుకోవాలని ఎస్‌బీఐ ములకలపల్లి బ్రాంచి మేనేజర్ రాజేంద్రనాయక్ గురువారం తెలిపారు. నగదుకు సంబంధించిన ఆధారాలు ఉండాలనే నిబంధనలు ఉండటంతో అత్యవసర పరిస్థితుల్లో నగదు తీసుకువెళ్లేవారు ఇబ్బందులు పడకుండా బ్యాంకులో లావాదేవీలు జరిపిన సమయంలోనే బ్యాంకు నగదు తప్పకుండా అకౌంట్ స్టేట్‌మెంట్ తీసుకోవాలని సూచించారు. లావాదేవీలు జరిపే ఖాతాదారులు బ్యాంకుకు వచ్చేటప్పుడు విధిగా పాస్‌బుక్ తీసుకురావాలని సూచించారు.



## పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల విధులు చాలా కీలకమైంది

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 23 - ప్రభాతవార్త:
పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో సూక్ష్మ పరిశీలకులు విధులు చాలా కీలకమైందని ఎన్నికల పరిశీలకులు కమల్‌కిషోర్, గణేష్, హరికిషోర్ అన్నారు. గురువారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో జరిగే ప్రతీ అంశాన్ని నిశితంగా పరిశీలన చేసి నివేదికలు అందజేయాలని అన్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రారంభం నుంచి ముగిసే వరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో రెండు కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్న ఒకే ప్రాంతంలో అదనపు పరిశీలకులను నియమించనున్నట్లు చెప్పారు. దాదాపు 310 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించినట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో మహిళలకు, పురుషులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు, కనీస మౌలిక సౌకర్యాలు, వీల్‌చైర్లు లాంఠి పరిశీలన చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సీపీవో శ్రీనివాసరావు, ఎల్‌డీఎం రామిరెడ్డి, మాస్టర్ ట్రైనర్లు సాయికృష్ణ,కిరణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.



# అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం

**-నిరుద్యోగులకు మొండిచేయి చూపిన బిఆర్ఎస్**

**-లీకేజిలు చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన కేసిఆర్ ప్రభుత్వం**


**-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి**



**మహబూబాబాద్, నవంబర్23, ప్రభాతవార్త**

త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని గాయత్రి గుట్ట ప్రాంతంలో నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ సతీమణి ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచారంలో ఆయన సిపిఐ నాయకులతో కలిసి పాల్గొనగా ఉమామురళినాయక్ శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు మొండిచేయి చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ లీకేజిలకు పాల్పడి విద్యార్థుల నిండు జీవితాన్ని సర్వ నాశనం చేశారని రాబోయే ఎన్నికల్లో విద్యార్థులే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గత పది సంవత్సరాల్లో ఇచ్చిన హామీలన్ని తుంగలోతొక్కి ఏ ఒక్క నోటిఫికేషన్ వేయకుండా కాలయాపన చేశారని ద్వజమెత్తారు. కేసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్ని వారి అనుచరవర్గానికే ఇచ్చారని ఏ ఒక్క అర్హునికి అందలేదని తీవ్రస్థాయిలో మండిపడ్డాడు. గత పదేండ్లలో కనీసం ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. దళితబంధు, బిసి బంధు అని పథకాల పేరుతో నాయకులు కోట్లల్లో కమీషన్‌లు దండుకున్నారని అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి శంకర్‌నాయక్ తన కంటికి కనబడ్డ భూములను లాక్కోవడమే ఆయన పనిగా పెట్టుకున్నారని, నియోజకవర్గంలో ఆయన చేయని దందాలంటూ ఏమి లేవన్నారు. నిరుపేదకు తల దాచుకోవడానికి జానేడు భూమి ఉండదు కాని శంకర్‌నాయక్‌కు మాత్రం వందల ఏకరాలు ఎలా వచ్చాయని ఆయన ప్రశ్నించారు. మానుకోటలో గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధే కనబడుతుందని కాని ఈ పదేండ్లలో చేసింది శూన్యం అన్నారు. ఎన్నికల దగ్గర పడుతున్నందున ప్రతి ఒక్క కార్యకర్త ఆహర్నిశలు పనిచేస్తూ కాంగ్రెస్ ఆరుగ్యారెంటీలను ప్రజలకు వివరించాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ప్రచారంలో స్వచ్ఛందంగా పాల్గొంటున్న ప్రజలను చూస్తుంటే నియోజకవర్గంలో మురళినాయక్ గెలుపు ఎప్పుడో ఖాయమైందన్నారు. కాంగ్రెస్ హాయంలోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని రాబోయే ఎన్నికల్లో సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు విజయసారథి, అజయ్‌సారథి, చిందిరాల జ్ఞానేశ్వర్, పెరుగు కుమార్, వెంకన్న, శ్రావణ్, నవీన్, కాంగ్రెస్ నాయకులు పోతురాజు, శనిగపురం మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, బాలునాయక్, మాలోతు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు మద్ధతు తెలిపిన ముస్లిం సంఘాల జెఎసి



**మహబూబాబాద్, నవంబర్23, ప్రభాతవార్త**

మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ భూక్య మురళినాయక్‌కు తెలంగాణ ముస్లిం సంఘాల జెఎసి, జమాతే ఇస్లామి, జమీయత్ ఉలేమా, ఇస్లాహే మాషిరా సంఘాల నాయకులు అహ్మద్‌ఖాన్, ఎం.డి ఇక్బాల్, అబ్దుల్ లతీఫ్, ఖాజా షబ్బీర్, ఎస్.కె ఫయాజ్‌లు గురువారం సమావేశమై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వక్ఫ్ భూములు, ఆస్తుల రక్షణ హామి, స్థానిక సంస్థలలో నామినేటెడ్ పోస్టులు, ముస్లిం,మైనార్టి యువకులకు బ్యాంకులతో సంబంధం లేకుండా రుణాలు మంజూరు చేయాలన్నారు. పట్టణంలో షాధీఖానా నిర్మించాలని, జనాభా దమాషా ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు, మైనార్టీ యువకులకు ప్రైవేట్, ప్రభుత్వ శాఖలలో ఉద్యోగ అవకాశాలు, మైనార్టీ విద్యార్థులకు ప్రతి యెటా స్కాలర్‌షిప్‌లు వచ్చేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ నాయకులు ఎం.డి ఖలీల్, ఎస్.కె చాంద్, నజీర్, జాకీర్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యనారాయణస్వామి వ్రతాలు



**మరిపెడ, నవంబర్23, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని శ్రీరామాలయంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. తమ కుటుంబం సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. దీంతో రామాలయంలో భక్తుల సందడి నెలకొంది. పండితులు భక్తులకు సామూహిక పూజలు నిర్వహించారు. దీంతో రామాలయ వీదిలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ పూజా కార్యక్రమంలో కాలం శ్రీనివాస్‌రెడ్డి దంపతులు, పట్టణంలోని భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జమాండ్లపల్లి పాఠశాలకు హెచ్.ఎం కిషన్‌నాయక్ బీరువా బహుకరణ



**మహబూబాబాద్, నవంబర్23, ప్రభాతవార్త**

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని జమాండ్లపల్లి ప్రాధమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న గుగులోతు కిషన్‌నాయక్ తన కూతురు జ్ఞాపకార్థంగా రూ.10వేల బీరువాను పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లల విద్యాభివృద్ధికి కృషిచేస్తానన్నారు. పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నప్పుడే విద్యార్థులకు సౌకర్యవంతంగా బోధన చేయవచ్చున్నారు. పిల్లలు కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ జమాండ్లపల్లి ప్రధానోపాధ్యాయులు సమ్మెట వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ బృందం రోజారాణి, మహేష్, ప్రభావతి, సరిత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు


## కాంగ్రెస్‌పార్టి సభ్యత్వానికి ఎంపిటిసి నాగమణి రాజీనామా



**గార్ల, నవంబర్23 ప్రభాతవార్త:**

గత కొన్ని రోజులుగా పార్టిలో జరుగుతున్న అవమానాలు భరించలేకనే కాంగ్రెస్‌పార్టి ప్రాధమిక సభ్యత్వానికి, పార్టికి రాజీనామా చేసినట్లు కాంగ్రెస్‌పార్టి జిల్లా ప్రధాన కార్యదర్శి, సీతంపేట ఎంపిటిసి గుండెబోయిన నాగమణి గురువారం ఒకప్రకటనలో పెర్కోన్నారు. గత10సంవత్సరాలుగా కాంగ్రెస్‌పార్టి అధికారంలో లేకున్నా ఆర్థికంగా కష్టకాలంలో ఉన్నా పార్టిని నమ్ముకొని నాయకులు, కార్యకర్తలకు విలువ లేకుండా పోయిందని ఆరోపించారు. గ్యారంటీలేని అభ్యర్థి గెలుపుకు మనసాక్షి వంచించుకొని చేయలేకనే కాంగ్రెస్ పార్టికి స్వచ్ఛందంగా రాజీనామా చేసినట్లు ఆమే పెర్కోన్నారు. ఇంతకాలం పార్టిలో నాకు సహకరించిన కాంగ్రెస్‌పార్టి నిక్కసైనా పార్టి నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## గులాబి కారెక్కిన కాంగ్రెస్ ఎంపిటిసి నాగమణి



**గార్ల, నవంబర్23 ప్రభాతవార్త:**

కాంగ్రెస్‌పార్టి మహబూబాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి, సీతంపేట ఎంపిటిసి గుండెబోయిన నాగమణి కారెక్కి గులాభి తీర్థం పుచ్చుకున్నారు. గురువారం హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీశాఖమంత్రి కెటిఆర్ సమక్షంలో కాంగ్రెస్‌పార్టి సీతంపేట ఎంపిటిసి గుండెబోయిన నాగమణి బిఆర్ఎస్ పార్టిలో చేరారు. ఈసందర్భంగా కెటిఆర్ ఆమేకు గులాభి కండువా కప్పి బిఆర్ఎస్ పార్టిలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి మూడ్ శివాజీచౌహాన్, బిఆర్ఎస్ పార్టి మండల ఉపాధ్యక్షులు బుడిగ మురళిగౌడ్, తదితరులున్నారు.

## సాధారణ ప్రసవాల పెరుగుదలకు కృషి చేయాలి



**గార్ల, నవంబర్23 ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెరుగుదలకు వైద్యసిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ అంబరిషా సూచించారు. మండల పరిధి ముల్కనూరు ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమీక్షసమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు ఆపరేషన్ లేకుండా సాధారణ ప్రసవాలపై గర్భిణీ మహిళలకు అనుమానాలు, భయాలు లేకుండా పూర్తి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకాన్ని పెంచేవిధంగా ఆసుపత్రిలో ప్రజలకు అందుబాటులో ఉండి విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. గర్భిణీ మహిళలు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యపరీక్షలు, చికిత్సలు, సలహాలు తీసుకునే విధంగా చూడాలని అందుకు వైద్యసిబ్బంది ప్రతిఒక్కరు కృషి చేయాలని అన్నారు. అనంతరం ఏఎన్‌సిఎస్‌లకు న్యూట్రీషియన్ కిట్‌లను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ జి.రవి, అబ్దుల్ రావూఫ్, సిహెచ్ఓలు కృష్ణార్జునరావు, సక్కుబాయి, హెచ్ఈఓ శ్రీహరి, డిపిఓ రుకుముద్దిన్, పిహెచ్‌సి వైద్యులు, వైద్యసిబ్బంది, ఇస్మాయిల్‌బేగ్, తదితరులున్నారు.

# మైనార్టీల అభివృద్ధి సంక్షేమానికి అన్ని విధాలా తోడు

**-కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మైనార్టీలకు అన్ని విధాలుగా తోడుండి మైనార్టీల అభివృద్ధికి రాజీ లేకుండా పాటుపాడుతామని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. గురువారం పట్టణంలోని ఎస్సారెస్పి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మైనార్టీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదరించండి..అనురాగాన్ని పంచి ఎన్నికల్లో తన కొడుకు డా.కల్వకుంట్ల సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించినట్లయితే మీ ఋణం తీర్చుకునేందుకు షాదీఖానా పూర్తి చేయిస్తామన్నారు. ఉర్దూ మీడియం పాఠశాల అతితొందరలో పూర్తి చేయిస్తామన్నారు. మహిళలకు కటాఫ్ లేకుండా పెన్షన్ ఇప్పిస్తామన్నారు. గృహలక్ష్మి సౌకర్యాన్ని కల్పిస్తామని ప్రతి ఇంటికి రేషన్‌కార్డు ఉన్నవారికి భీమా చేయించనున్నట్లు తెలిపారు. షాదీ ముబారక్, ఇమామ్‌లకు నిధులు అందజేస్తామన్నారు. వైద్యుడిగా ఉన్న నా కొడుకు మీ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఆరోగ్య సంరక్షణకు అన్ని విధాలుగా కాపాడుతాడాని తెలిపారు. పిల్లల్లకు ఉచిత విద్య, వికలాంగుల పెన్షన్, మహిళలకు పెన్షన్, గ్యాస్ సిలిండర్ రూ.400లకే అందించనున్నట్లు తెలిపారు. 50సం.ల నుండి కాంగ్రెస్ చేసింది ఏమి లేదని కెసిఆర్ ప్రభుత్వం కేవలం తొమ్మిదన్నర సం.ల పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి సరోజన, కల్వ కుంట్ల దీప్తి, కౌన్సిలర్ మన్నెఖాన్, బుచ్చిరెడ్డి, మైనార్టీ నాయకులు ఖుతుబోద్దిన్, జావిద్, ఆలీం, జావిద్ జియాలు, మైనార్టీ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# జువ్వాడి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో ఆయా పార్టీల నుండి నాయకులు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా బిజెపి నుండి ఆరేళ్ళ మాజీ నీటి సంఘం అధ్యక్షుడు కంది రవీంధర్‌రెడ్డి, అబ్బూరి లక్ష్మణ్, ఆరెళ్ళ రాము, మామిడి నరేంధర్‌లు, టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మరో 20 మందితో కలిసి కాంగ్రెస్‌లో చేరగా వారికి జువ్వాడి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వ మేనని కాంగ్రెస్ ప్రభుత్వం ఆధికారంలోకి రాగానే తన ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించి నటువంటి ఆరు గ్యారంటీల స్కీంను తక్షణమే అమలు చేస్తామని అందులో భాగంగా సమీపంలోని ముత్యంపేట నిజాం షుగర్ ప్యాక్టరీని ఆరు నెలల్లోపే తిరిగి ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కడకుంట్ల సాయి, మాజీ సర్పంచ్ పూదరి నర్సగౌడ్, మాజీ సిడిసి చైర్మెన్ కంది బుచ్చిరెడ్డి, లక్ష్మినారాయణగౌడ్, తదితరుల పాల్గొన్నారు.

# ముమ్మరంగా కోరుకంటి చందర్ గెలుపు కోసం ప్రచారం

పాలకుర్తి, ప్రభాతవార్త.

కోరుకంటి చందర్ గెలుపు కోసం ముమ్మర ప్రచారం సాగుతోంది. బసంతనగర్‌లో కట్టెకోల వేణుగోపాల్ రావు గడప గడపకు ప్రచారం నిర్వహిస్తుండగా, కో ఆప్షన్ మెంబర్ ఎండి.సర్వర్ మైనార్టీల ఓట్ల కోసం గడప గడపకు ప్రచారాన్ని చేపట్టారు. సర్వర్ పాషా మైనారిటీ మహిళా విభాగం అధ్యక్షురాలు హసీనాతో కలిసి గురువారం గుడిపల్లి, జయ్యారం గ్రామాల్లో మైనారిటీల గడప గడప ప్రచారాన్ని నిర్వహించారు. కెసిఆర్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం చేపట్టిన పలు సంక్షేమ పథకాలను వివరిస్తూ ఈ ప్రచారాన్ని చేపట్టారు. అలాగే తాజాగా బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను వివరిస్తూ సర్వర్ పాషా హసీనా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. బసంతనగర్‌లో సర్పంచ్ కట్టెకోల వేణుగోపాల్ రావు, గడప గడపకు ప్రచారాన్ని, అటు రాంనగర్‌తోపాటు కంపెనీ క్వార్టర్స్‌లో ప్రచారాన్ని ఉధృతం చేశారు. కోరుకంటి చందర్ గెలిస్తే మండలంలో జరిగే అభివృద్ధిని వివరిస్తూ వారు ప్రచారాన్ని సాగిసున్నారు. వేణుగోపాల్ రావు ప్రచారంలో మహేందర్, ముత్యం సంతోష్, గద్వాల నరేష్‌తోపాటు పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రచారాన్ని సాగిస్తున్నారు.




# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**- శ్రీధర్‌బాబుకు గెలుపునకు మద్ధతు**

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అల్లం లక్ష్మి రాజ్యం, తీర్థాల స్వామి, జాగరి పర్వతాలు గురువారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం కాటారం మండలం బస్వాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న శ్రీధర్‌బాబు సమక్షంలో వారు పార్టీలో చేరగా, కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీధర్‌బాబు గెలుపు కోసం మద్ధతు తెలుపుతున్నట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు బగ్గని మొగిలి, కాంగ్రెస్ నాయకులు వేల్పుల రమేష్, బగ్గని శ్రీనివాస్, చింతం అంజి తదితరులున్నారు.



# బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణ ఆటో యూనియన్ సభ్యులు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో గురువారం చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారాని దీని కారణంగా పార్టీలో మరింత జోష్ పెరిగిందన్నారు. ఇట్టి చేరికలను చూస్తూ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురడం ఖాయమనిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రౌద్రం పుస్తకావిష్కరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ప్రొఫెసర్ ఏకు తిరుపతి రచించిన తెలంగాణ యాస భాషల సాహిత్యం కలిగిన రౌద్రం పుస్తకాలను గురువారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ప్రముఖ విద్యావేత్త ఎన్ ఏసుదాసు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏసుదాసు, జింక మల్లేశం, పడాల శ్రీనివాస్ గౌడ్ రౌద్రం పుస్తకాలను విడుదల చేశారు. సమావేశానికి విశిష్ట అతిథిగా హాజరైన ప్రొఫెసర్ నతానీయల్, ప్రముఖ వక్తలు ఎ.రాజయ్య, బండ శ్రీనివాస్, మార్వాడి సుదర్శన్, కర్రె రవీందర్, ఎక్కిరాల రాజు, హరిబాబు, బి.శంకర్ ప్రసంగించారు. పుస్తక రచయిత ప్రొఫెసర్ ఏకు తిరుపతిని పలువురు అభిమానులు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో హరిబాబు, భాస్కర్, శంకర్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది

**- ఎన్నారై బారాస వ్యవస్థాపకుడు అనిల్**

ధర్మపురి, ప్రభాతవార్త :

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర, టివి, థియేటర్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఎన్నారై బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూర్మాచలం అనిల్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని బారాసాపార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్ర ఐటీ రంగంలో దూసుకుపోతుందని అన్నారు. ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం ఎలాంటి అభివృద్ధికి, నోచుకోలేదని విమర్శించారు. ప్రస్తుతం హైదరాబాద్ అభివృద్ధిని చూసి సినీ స్టార్ రజనీకాంత్‌తో పాటు సన్నీ డియోల్ అభినందించాలని అన్నారు. ఐటీరంగంలో ఎంతోమందికి ఉద్యోగాలు లభించాయని, తిరిగి బారాసా పార్టీకి మద్దతు తెలుపాలని కోరారు.



# ఆరు గ్యారంటీలు నిరుపేదలకు వరం



గూడూరు, నవంబర్ 23, ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీ ప్రజల ముందుంచిన ఆరు గ్యారంటీ పథకాలు నిరుపేదలకు వరంగా పరిణమించనున్నాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఈ పథకాలను అమలు చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డిలు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో తమ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇళ్లల్లో, పంట చేలల్లో ఓటర్లను కలిసి ఆరు గ్యారంటీ స్కీముల గురించి వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. మానుకోట కాంగ్రెస్ అభ్యర్థి మురళీనాయక్‌ను ఆదరించి గెలిపించాలని కోరారు. రైతు భరోసా ద్వారా రైతులు, కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళ లకు, చేయూత ద్వారా వృద్ధులు, వికలాంగులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, అదే విధంగా గృహజ్యోతి, యువ వికాసం పథకాలతో ప్రజలు, విద్యార్థులు, యువకులు లబ్ది పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్‌చందర్‌రెడ్డి, చంటి స్వామి, రసూల్‌లతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.




# వర్గీకరణను నిర్లక్ష్యం చేసిన పార్టీలను ఓడించాలి



గూడూరు, నవంబర్ 23, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ డిమాండ్‌ను ఇంతకాలంగా నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ఈ ఎన్నికల్లో ఓడించాలని ఎంఎస్‌పి జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్యమాదిగ అన్నారు. గూడూరులో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో విశ్వరూపసభలో హామీ ఇచ్చిన ప్రధాని నరేంద్రమోదీకి మద్దతుగా మాదిగలు, మాదిగ ఉపకులాలు తమ ఓటును బిజెపికి వేసి ఆ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా అటు వైఎస్సార్సీపి, ఇటు బిఆర్ఎస్ ప్రభుత్వాలు వర్గీకరణ విషయంలో కనీసం తీర్మానాలు కూడా చేయని పరిస్థితి ఏర్పడిందన్నారు. తెలంగాణా రాష్ట్రంలో సిఎం కెసిఆర్ దొరల పోకడతో మాదిగ, మాదిగ ఉపకులాలను తీవ్రంగా అణచివేసారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ కొరకు ఒక ప్రత్యేక కమిటీని వేసి వచ్చే పార్లమెంటు సభల్లో వర్గీకరణకు చట్టబద్ధత తెస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చిన క్రమంలో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణమాదిగ ఎమ్మార్పీఎస్ పక్షాన ఆయనకు పూర్తి మద్దతు ప్రకటించడం హర్షణీయమన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి రాష్ట్ర నాయకుడు పాశం సాంబయ్య, బిజెపి మండల అధ్యక్షుడు మోతీలాల్, మాజీ జెడ్పీటిసి ధర్మారెడ్డి, మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్న, పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## గూడూరులో ఓటరు అవగాహన ర్యాలీ



గూడూరు, నవంబర్ 23, ప్రభాతవార్త

స్వీప్ కార్యక్రమంలో భాగంగా గురువారం గూడూరులో సెర్ప్, డిఆర్‌డిఎల సంయుక్త ఆధ్వర్యంలో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎంపిడిఓ రోజారాణి ప్రారంభించగా మండల పరిషత్ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు కొనసాగింది. ఓటరు చైతన్యానికి సంబంధించి బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన హోర్డింగ్‌ల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిడిఓ మాట్లాడారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్య విలువలను కాపాడాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఓటర్ల అవగాహన కొరకు పలు నినాదాలతో ఉన్న ప్లకార్డులను ర్యాలీలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం రవీందర్‌తో పాటు సిసిలు, విఓఎలు, గ్రామైక్యసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు కానుకగా పుస్తకాల పంపిణి



గూడూరు, నవంబర్ 23, ప్రభాతవార్త

ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడి కుమారుడి పుట్టినరోజు నాడు తోటి ఉపాధ్యాయుడు పాఠశాల పిల్లలకు పుస్తకాలను కానుకగా పంపిణి చేసాడు. ఈ సంఘటన మండలంలోని పాటి మీదితండా పాఠశాలలో జరిగింది. ఆ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు గోపినాథ్ గురువారం తన కుమారుడి పుట్టినరోజు వేడుక జరుపుకున్నాడు. ఈ సందర్భంగా అతని మిత్రుడైన తాళ్లపాటితండా పాఠశాల ఉపాధ్యాయుడు, అక్షర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సోమ రవి గురువారం గోపినాథ్ పని చేసే పాఠశాల విద్యార్థులకు ఇవ్వాలంటూ 'లిటిల్ మాస్టర్' పుస్తకాలను అందజేసి తన ప్రత్యేకతను చాటుకున్నాడు. వాటిని గోపినాథ్ అదే రోజు పిల్లలకు పంపిణి చేసారు.

## గ్రంథాలయ చైర్మన్‌గా పల్లె సురేష్



గంగారం, నవంబర్ 23, ప్రభాతవార్త

మండలంలోని కోమట్లగూడెంలో కోదండ రామాలయ కమిటి, జెడి ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాళోజి గ్రంథాలయ చైర్మన్‌గా అదే గ్రామానికి చెందిన పల్లె సురేష్‌ను నియమించారు. ఈ మేరకు చైర్మన్‌గా ఆయన బాధ్యతలు చేపట్టి మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో సైప సురేష్, ప్రతాపని శ్రీకాంత్, బాదం రంజిత్, గుండురవి, రాజేష్, రాంచందర్, సైప రవి, ప్రతాపని సంతోష్, గిరిగాని రవి, కూనూరు అశోక్, గడ్డం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవతల దయ కోసం అభ్యర్థుల దండాలు



గూడూరు, నవంబర్ 23, ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థులు వారి అనుచరులు ఓటరు దేవుళ్లనే కాదు వరాలిచ్చే దేవతలను కూడా ప్రసన్నం చేసుకునేందుకు యాతన పడుతున్నారు. ఊరూరా దేవుళ్ల దయకోసం ప్రార్థిస్తున్నారు. ప్రచారం కోసం ఏ గ్రామానికి వెళ్లినా ఆ గ్రామంలో ఉండే బొడ్రాయిల వద్ద కొబ్బరి కాయలు కొట్టి దండం పెట్టుకుంటున్నారు. అదే విధంగా గ్రామాల్లో ఏ దేవతల ఆలయాలు ఉన్నా వెళ్లి దేవతలను దర్శించుకొని మొక్కుకుంటున్నారు. బొడ్రాయి ఉండని ఊరు...దేవుని గుడి లేని గ్రామం ఉండదన్న విషయం మనకందరికి తెలిసిందే. అభ్యర్థులు ఎవరి గెలుపు కోసం వారు తమ ప్రచారాలను ముమ్మరం చేసి గ్రామగ్రామన తిరుగుతున్నారు. అభ్యర్థులు రానప్పుడు వారి పార్టీలకు చెందిన స్థానిక నాయకులు, ముఖ్య కార్యకర్తలు ప్రచారాల్లో మునిగి తేలుతున్నారు. ఈ క్రమంలో గ్రామాలు, తండాల్లోని బొడ్రాయిల వద్ద, దేవాలయాల వద్ద తమ వాహనాలను ఆపుకొని మరీ కిందకు దిగి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేస్తున్నారు. తమ భక్తిని అమాంతం చాటుకుంటున్నారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస పార్టీల అభ్యర్థులు మండలంలో తమ ప్రచారం కొనసాగిస్తున్న సందర్భంగా ఈ తంతు మరవడం లేదు. మరి ఆ దేవతలు ఎవరిని ఆశీర్వదించి విజయం చేకూర్చనున్నారో తెలియాలంటే డిసెంబర్ 3 వరకు వేచి చూడాల్సిందేగా మరి..!

# ప్రచారంలో బతుకమ్మల సందడి

.గూడూరు, నవంబర్ 23, ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారంలో బతుకమ్మలు, బోనాల ప్రదర్శనల సందడి కూడా జోరుగా కనిపిస్తున్నది. కోలాటాలు, డప్పు నృత్యాల ద్వారా కూడా ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికల బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులు మండలంలోని గ్రామాల్లో ప్రచారం కోసం తిరుగుతున్నప్పుడు ఆ గ్రామాల్లో ఆయా పార్టీలకు చెందిన నాయకులు ఈ ఏర్పాట్లు చేయడంలో పోటీ పడుతున్నారు. తమ అభ్యర్థులను ఆకట్టుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. తెలంగాణ ప్రాంత వాసులు అత్యంత ప్రీతిపాత్రంగా జరుపుకునే బతుకమ్మ పండుగ, బోనాల పండుగ వేడుకల సందడిని ఆవిష్కృతం చేస్తున్నారు.



బోనాలను తయారు చేయించి, తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చించి అభ్యర్థులకు తమ తమ గ్రామాల్లో ఆయా పార్టీల శ్రేణులు ఘనంగా స్వాగతం పలుకుతున్నారు. కోలాటాలు, డప్పు నృత్యాలతో సందడి చేస్తూ ర్యాలీలు కొనసాగిస్తున్నారు. అభ్యర్థులు ప్రచారం ప్రారంభించింది మొదలు రాత్రి ముగింపు వరకు కూడా ఆయా గ్రామాల్లో ఈ సందడి కనిపిస్తూనే ఉంది. మొత్తానికి ఈ ఎన్నికల ప్రచారంలో బతుకమ్మలు, బోనాల పాత్ర ప్రాధాన్యత సంతరించుకుంటోంది.

# ఎన్నికల విధులు, అంశాలపై సమీక్షా సమావేశం

మొదటి పేజీ తరువాయి :

వ్యయ పరిశీలకులు తులేశ్వర్ ప్రసాద్, గన్యతేఝూ, డీసీపీ సీతారాంలతో కలిసి జిల్లా ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్‌రూమ్, వీడియో సర్వేలైన్స్ సిస్టం, సి-విజిల్, సువిధ, మీడియాసెంటర్, మీడి యా సర్టిఫికేషన్ మానిటరింగ్‌సెల్, (ఎంసీఎంసీ) సోషల్ మీడియా మానిటరింగ్ సెల్‌లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనం తరం ప్రధాన సమావేశ మంది రంలో జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు సంబం ధించి ఎన్నికల వ్యయ పరిశీలన వివరాలు, నోడల్ ఆఫీసర్లు తీసుకుంటున్న విధులు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం రోజువారి వివరాలు, వ్యయపట్టికలు, సీజింగ్ చేసిన వివరాలు, ఎక్సైజ్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, ఆదాయపు



పన్నుశాఖ, బ్యాంకింగ్ రోజువారీ లావాదేవీలు, అనుమానితులను నిత్యం గమనిస్తూ వ్యయ వివరాలు సమర్పించాలని సంబంధిత అది కారులను ఆయన ఆదేశించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో మూడు నియోజక వర్గాలు జనగామ, పాలకుర్తి, స్టేషన్ ఘన్‌పూర్ పరిధిలో ఎన్నికల నిర్వహణ కోసం ప్రత్యేక విభాగాల నోడల్ అధికా రులను నియ మించి ప్రతిరోజు ఉద యం, సాయంత్రం పక్కాగా విధులు నిర్వ హించే విధంగా చర్యలు తీసు కుంటు రోజువారి నివే దికలు, చర్యలు తీసుకుని పకడ్బ oదీగా విధులు నిర్వ హించడం జరుగు తుందని, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన వివరించారు. సమీక్షా సమావేశంలో ఉప ఎన్నికల అధికారి సుహాసిని, ఎలక్షన్ నోడల్ ఆఫీసర్స్ సయ్యద్ ఇస్మాయిల్, వినోద్‌కుమార్, ఏపీపీలు, ఎన్‌పీసీ రాంప్రసాద్, ఈడియం దుర్గారావు, ఎంసీఎంసీ సభ్యులు కన్నా పరుశ రాములు, ఎల్.మణికుమార్, కలెక్టర్ ఏవో రవీందర్, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంలో ఓటు హక్కు అతి ప్రధానమైనది

**- స్వీప్ నోడల్ అధికారి హరిప్రసాద్**

ప్రభాతవార్త- సుబేదారి:

రాజ్యాంగంలో ఓటు హక్కుకు అతి ప్రధానమైన స్థానం ఉందని స్వీప్ నోడల్ అధికారి హరిప్రసాద్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ములుగు రోడ్డు, పబ్లిక్‌గార్డెన్, సుబేదారి, అమర వీరుల స్థూపం వద్ద ఫ్లాష్ మ్యాబ్‌ను విద్యార్థులతో అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవాలన్నారు. ముఖ్యంగా యువ ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించుకొని స్ఫూర్తిగా నిలవాల న్నారు. ఓటరు చైతన్యంపై స్వీప్ ఆధ్వ ర్యంలో పలు కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఫ్లాష్ మ్యాబ్ సందర్భంగా విద్యా ర్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టు కున్నాయి. ఎన్నికలలో ఓటర్లు ఓటును వేయా లని ఫ్లాష్ మ్యాబ్ ద్వారా సూచి ంచారు. తాము కూడా తప్ప కుండా ఓటు వేసేవిధంగా ఓటర్లను చైతన్య వంతం చేస్తామని విద్యార్థులు పేర్కొ న్నారు.



అన్ని మున్సిపల్ వార్డులలో స్వీప్ ద్వారా ఓటింగ్‌పై విస్తృత అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.

# బిఆర్‌ఎస్ హ్యాట్రిక్ ఖాయం

మొదటి పేజీ తరువాయి :

డప్పు వాయిద్యాలు, మహిళల కోలాటాలు, బతుకమ్మలతో ఘన స్వాగతం లభించింది. వాడ వాడలా తిరుగుతూ కనిపించిన వృద్దులను, పిల్లలను, మహిళలను పలకరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రామ రాజుపల్లి గ్రామంలో ఎర్రబెల్లి ఆరు సార్లు ఏ అవినీతి మచ్చ లేకుండా గెలిచిన నాయకున్ని నేను మీరు ఇచ్చిన ఆశీర్వాదంతో మంత్రి పదవిని కూడా నిర్వర్తించాను, మీ నియోజకవర్గ అభ్యర్థి మంత్రి పదవి అంటే అది మీకు ఇచ్చిన గౌరవమే. అలాంటిది మళ్లీ నన్ను గెలిపించి, భారీ మెజారిటీ





ఇవ్వాలని కోరారు. పాలకుర్తి నియోజకవర్గానికి గత ఐదేళ్లలో 730 కోట్లకు పైగా ఖర్చు పెట్టి తాగు,సాగునీరు, మన చారిత్రాత్మక దేవాలయాల అభివృద్ధి, దళితబంధు, రైతుబంధు, ఆసరా పింఛన్లు, గ్రామ గ్రామాన సీసీ రోడ్లు, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ లాంటి అభివృద్ధి పనులు ఎన్నో చేశారని అదే 60 ఏళ్ల పాలించిన కాంగ్రెస్ గవర్నమెంట్ అయితే కరెంట్ సరిగ్గా ఉండేది కాదు. నాణ్యమైన రోడ్లు లేవు, కనీసం తాగడానికి మంచి నీటి కుళాయి, కనెక్షన్ కూడ ఇవ్వలే కోయారు. అదే బిఆర్‌ఎస్ వచ్చిన 9 ఏళ్లలో 24గంటల కరెంటు, ఇంటింటికి మిషన్ భగీరథ, నీళ్లు, పంట పొలాలకు సరిపడా నీళ్లు అందించే అనేక చెక్‌డ్యాములు భారీ నీటి ప్రాజెక్టులు ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని రంగాల్లో చాలా అభివృద్ధి చేశామని ఆయన అన్నారు. 40 ఏళ్ల నా రాజకీయ జీవితాన్ని మీకే ప్రజలకే అంకితం చేశాను.. నా కుటుంబ సభ్యుల కంటే మీ మధ్యనే ఎక్కువ కాలం గడిపానని, తన మనుమల్లు, మనువరాల్లు ఇప్పటికీ వాళ్లతో సరదాగా గడిపే సమయమే ఇవ్వట్లేదని అంటారని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి మండల గ్రామాల్లోని ప్రజలు తనను మంత్రి ఎమ్మెల్యేగా కంటే దయన్నగానే తనను ఆప్యాయంగా పిలుచు కుంటారని అలాంటి చనువు మరెవరికి దక్కదని



ఆయన తలచుకున్నారు. కాగా ఇప్పుడు తనపై పోటీ చేసే కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిని వలస పక్షుల లాంటివారని, నియోజకవర్గ ప్రజలకు ఎవరికి తెలియదని, ఆమె గురించి వాళ్ల నాన్న, వాళ్ల అత్తమామలు ఎలాంటి వారో మనకు ఎవరికి తెలియదని మధ్యలో బ్రోకర్ లాంటి వారిని పెట్టి అబద్దపు మాటలు ప్రచారం చేయి స్తున్నారని మంత్రి ఎర్రబెల్లి మండిపడ్డారు. అదే



మీరైతే నన్ను స్వయంగా 40 ఏళ్ల నుంచి చూస్తు న్నారు. ఓటు మన భవిష్యత్తు నిర్ణయిస్తుందని, కాబట్టి ఎవరికి ఓటు వేయాలో మీరు తెచ్చుకో వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ స్థానిక, మండల గ్రామ టిఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు.



# పోస్టల్ బ్యాలెట్ ఫెలిటిటేషన్ కేంద్రాన్ని సందర్శించిన ఎన్నికల పరిశీలకులు

## సవిన్‌బన్సల్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి

ములుగు, నవంబర్ 23, ప్రభాతవార్త :



ములుగు జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ గర్ల్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెలిసిటేషన్ కేంద్రాన్ని ఎన్నికల సాధారణ పరిశీలకులు సవిన్ బన్సల్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు జిల్లా పరిధిలోని ములుగు నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో పాటు పీఓలు, ఏపీఓలు, ఓపీఓలకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడానికి వీలుగా ఆయా నియోజకవర్గాలకు చెందిన ఫెలిటిటేషన్ కేంద్రాలు ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని, సిబ్బంది విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ను పురస్కరించుకొని ఈవిఎం గోదాం లో 303 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన 378 బ్యాలెట్ యూనిట్‌లు, 378 కంట్రోల్ యూనిట్‌లు, 425 వివి ప్యాట్‌లను 25 టేబుల్ ్స ద్వారా కమీషనింగ్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు రిటర్నింగ్ అధికారి అంకిత్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డివిస్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నేడు ములుగుకు సిఎం కేసిఆర్ రాక

మొదటి పేజీ తరువాయి :

ములుగు, నవంబర్ 23, ప్రభాతవార్త :

ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల ప్రచారం లో భాగంగా సిఎం కేసిఆర్ శుక్రవారం 2 గంటలకు ములుగు కు రానున్నారు. ఈ సందర్భంగా సభాస్థలి లో ఏర్పాట్లను ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు, మూడు మండలాల ఇంచార్జీ



సాంబారి సమ్మారావులు పరిశీలించారు. ఈ సమావేశానికి నియోజకవర్గం లోని సుమారు లక్ష మందికి తక్కువ కాకుండా ప్రజలను తరలించ నున్నారు. కాగా ములుగు ఏసీ ్స గౌస్ ఆలం పోలీసు అధికారులతో, బాంబు స్క్వాడ్ తో హెలీ ప్యాడ్‌ను, సభాస్థలిని పరిశీలించారు. వారి వెంట బిఆర్‌ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఓటర్లు నిర్భయంగా ఓటును వినియోగించుకోవాలి

మరిపెడ,నవంబర్23,ప్రభాతవార్త

ఓటర్లు వారి ఓటు హక్కును ప్రశాంతమైన వాతావరణంలో నిర్భయంగా తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని డోర్నకల్ ఎన్నిల రిటర్నింగ్ అధికారి నర్సింహారావు అన్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాలలో హోమ్ ఓటింగ్ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్లకు ఓటు వజ్రాయుదం లాంటిదన్నారు. తమ ఓటును దుర్వినియోగం చేయకుండా నచ్చిన నాయకునికి ఓటు వేయాలన్నారు. 100కు 100శాతం ఓట్లు పోలకావాలని తెలిపారు. ఆయన వెంట అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సైదులు, సిబ్బంది పాల్గొన్నారు.

